/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
ఆదివారం
18-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 163
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


జ్యేష్ఠ మాసం, ఆదివారం, తిథి : అమావాస్య ఉ.10.07 వరకు, నక్షత్రం: మృగశిర , సా : 06.06 వరకు, వర్జ్యం: తె.03.14-04.58 వరకు, దుర్ముహూర్తం: సా.05.03-05.55 వరకు, రాహుకాలం: సా.05.10-06.48 వరకు



## పిల్లికి ఉద్యోగం..

శాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 17 : అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం సరికొత్త ఉద్యోగిని నియమించుకుంది. ఎయిర్ పోర్ట్‌లోకి ప్రవేశించగానే ఆ ఉద్యోగి ప్రయాణికుల్ని ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఇంతకీ ఆ ఉద్యోగి ఎవరా అని అనుకుంటున్నారు కదూ.. అది ఓ పిల్లి. దాని పేరు డ్యూక్ ఎల్లింగ్టన్ మోరిస్. విమాన ప్రయాణం అంటే కొందరు భయపడిపోతుంటారు. టెన్షన్ ఫీల్ అవుతుంటారు. అలాంటి వారి కోసం విమానాశ్రయ అధికారులు వినూత్న ఆలోచన చేశారు. వారిలోని భయాన్ని, టెన్షన్‌ని పోగొట్టాలనుకున్నారు. ఇందులో భాగంగానే ఓ పిల్లిని అక్కడ నియమించుకున్నారు. తలపై టోపీ, యూనిఫాంతో ఆ పిల్లి ఎంతో ఠీవిగా

..మిగతా 2లో



## జాతీయ నీటి అవార్డుల ప్రదానోత్సవం

జల వనరుల నిర్వహణలో ఏపీకి మూడో స్థానం

అవార్డులను అందచేసిన ఉపరాష్ట్రపతి ధన్‌కడ్

జల వనరుల నిర్వహణలో దేశంలో మూడో ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. నీటి నిర్వహణ, సంరక్షణలో రాష్ట్రంలోని చాగలమర్రి కస్తూర్బా పాఠశాలకు రెండవ బహుమతి దక్కింది.

2



## లండన్‌లో తెలంగాణకు గ్రీన్ యాపిల్ అవార్డు

2

## చైనాలో రికార్డు

### ఒకే రాకెట్‌లో 41 ఉపగ్రహాలు..



బీజింగ్: అంతరిక్ష ప్రయోగంలో చైనా తొలిసారిగా ఒకే రాకెట్‌లో అత్యధిక ఉపగ్రహాలను నింగిలోకి పంపించింది. ఒకే ప్రయోగంలో 41 శాటిలైట్లను అంతరిక్షంలో ప్రవేశపెట్టి రికార్డు సృష్టించింది. ఈ రికార్డు చైనాకే పరిమితం. షాంక్సి ప్రావిన్స్ లోని తయువాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రంలో లాంగ్ మార్చ్ రాకెట్ నింగికెగిరింది. తాజా ప్రయోగంతో లాంగ్ మార్చ్ రాకెట్ ప్రయోగాల సంఖ్య 476 కు చేరిందని వివరించారు. ఈ రాకెట్ మోసుకెళ్లిన ఉపగ్రహాలలో 36 ఉపగ్రహాలు రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలేనని తెలిపారు. వాణిజ్య సేవలు అందించేందుకు చైనా సొంతం గా తయారుచేసిన తొలి ఉపగ్రహమే జిలిన్.. 2015లో తయారు చేసిన ఈ ఉపగ్రహం బరువు దాదాపు 420 కిలోలు ఉండగా.. ప్రస్తుతం 22 కిలోలకు తగ్గించామని చైనా సైంటిస్టులు చెబుతున్నారు. జిలిన్ సిరీస్‌లో ఇప్పటి వరకు 108 ఉపగ్రహాలను పంపించినట్లు తెలిపారు.

### మంచిమాట

ఎక్కువగా నమ్మటం,
ఎక్కువగా ప్రేమించటం,
ఎక్కువగా ఆశించటం
ఫలితంగా వచ్చే బాధ
కుడా ఎక్కువగానే
ఉంటుంది.

శుభోదయం



# వాయుసేన సేవలు అద్భుతం

## సవాళ్లను ధీటుగా ఎదుర్కోవాలి : రాష్ట్రపతి



### సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

### కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో ముఖ్య అతిథిగా రాష్ట్రపతి

### దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హైదరాబాద్, జూన్ 17 (మనం న్యూస్): టర్కీ భూకంప సహాయ చర్యల్లో భారత వాయుసేన బాగా పని చేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. కరోనా సమయంలోనూ వాయుసేన అద్భుతంగా పని చేసిందని కొనియాడారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు సరికొత్త సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. సుఖోయ్ జెట్‌లో ప్రయాణం గొప్ప అనుభూతి ఇచ్చిందని మెచ్చుకున్నారు. ఫైటర్ జెట్ పైలట్లలో మహిళలూ ఎక్కువ మంది ఉండటం సంతోషంగా ఉందన్నారు. కంబైన్డ్ గ్రాడ్యుయేషన్

..మిగతా 2లో

## పేదరికం లేని సమాజం కావాలి

### 2047 నాటికి భారత్ నంబర్ వన్



ప్రపంచం నలు మూలలా భారత్ టెక్కీలు

జీఎఫ్ఎస్‌టీ సదస్సులో చంద్రబాబు

విధానకర్తల ఆలోచనలు భిన్నంగా ఉండాలి

సంప్రదాయ పద్ధతిలో ఆలోచిస్తే ఏమీ సాధించలేరు : చంద్రబాబు

జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో డీప్ టెక్నాలజీస్ అనే అంశంపై సదస్సు

ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ అధినేత చంద్రబాబు

హాజరైన వివిధ రంగాల ప్రముఖులు, నిపుణులు

వివరాలు.. 2లో

# 28న అమ్మ ఒడి..

## సర్కార్ కీలక మార్గదర్శకాలు జారీ..

అమరావతి, జూన్ 17 (మనం న్యూస్): జగనన్న అమ్మఒడి 2022-23 పథకం అమలుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. తమ పిల్లలను పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు పంపుతున్న తల్లుల ఖాతాల్లో ఈ నెల 28న అమ్మఒడి నగదును జమ చేయనుంది. కుటుంబంలో చదువుకుంటున్న పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా తల్లి/సంరక్షకుడు ఏటా రూ.15 వేలు చొప్పున పొందచ్చని పేర్కొంది. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం.. దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబానికి చెందిన విద్యార్థుల తల్లులు పథకానికి అర్హులు. పేదరికంలో ఉన్న కుటుంబాల ఆదాయం గ్రామాల్లో నెలకు రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలుకు మించకూడదు. ఆదాయపన్ను చెల్లించేవారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ప్రభుత్వ పెన్షనర్లు అమ్మఒడికి అర్హులు కాదని ప్రభుత్వం

..మిగతా 2లో



# జగన్ బ్రాండ్లను తరిమికొడతాం

### మద్యం అమ్మకాలు నియంత్రిద్దాం

### టీడీపీ అధికారంలోకి వచ్చాక యానాదుల అభివృద్ధికి కృషి చేస్తాం

### జగన్ ఇచ్చిన హామీలన్నింటినీ అటకెక్కించాడు : నారా లోకేశ్



నెల్లూరు, జూన్ 17 (మనం న్యూస్): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 129వ రోజుకి చేరింది. శనివారం నెల్లూరు జిల్లా కలువాయి మండలంలో పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా యానాదులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. యానాదులు జీవితమంతా కష్టపడుతూనే ఉంటారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో వారికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తు చేశారు. వైకాపా అధికారంలోకి రాగానే యానాదుల సంక్షేమ పథకాలను నిలిపివేసిందని లోకేశ్ దుయ్యబట్టారు. తెదేపా అధికారంలోకి వస్తే యానాదులకు ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం లాక్కొన్న భూములను తిరిగి ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే రోడ్లు వేస్తామని చెప్పారు. యానాదుల కోసం కమ్యూనిటీ భవనాలు కట్టిస్తామని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వైకాపా పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, కరెంట్ ఛార్జీలు పెరిగాయని మండిపడ్డారు. పేదరికం లేని సమాజం తీసుకురావాలంటే అభివృద్ధి, సంక్షేమం అవసరమన్నారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాలనే పథకం అమలు చేసేందుకు గతంలో ఏర్పాట్లు చేశామని.. ఈలోపే ప్రభుత్వం మారిందన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శ్మశానాల అవసరం ఉందని

..మిగతా 2లో

## ప్రజలు మీ మాటలు నమ్మరు

### చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు.. సీమకు ఏమీ చెయ్యలేదు : సోము

రాష్ట్రాన్ని బీజేపీ అభివృద్ధి చేస్తే.. జగన్ సర్కార్ తమ స్టిక్కర్లు వేసుకుంది

చంద్రబాబు, నారా లోకేష్‌లపై సోము వీర్రాజు ఫైర్



అమరావతి, జూన్ 17 (మనం న్యూస్): నంద్యాల- పాదయాత్రలో భాగంగా రాయలసీమను అభివృద్ధి చేస్తామని టిడిపి యవనేత నారా లోకేష్ హామీలు ఎలా ఇస్తున్నారు? అని ప్రశ్నించారు ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు. 14 సంవత్సరాల పాటు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పటికీ.. రాయలసీమకు ఏమీ

..మిగతా 2లో



## విద్యే పెట్టుబడి

### విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సీఎం జగన్

### అందుకే విద్యారంగానికి కేటాయింపులు హెచ్చు

### పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట

### విద్యార్థులకు అనేక విధాలుగా తోడ్పాటు

### ఆణిముత్యాలకు నగదు బహుమతులను అందించిన బొత్స

విజయనగరం, జూన్ 17 (మనం న్యూస్): విద్యనే రాష్ట్రానికి పెట్టుబడిగా భావిస్తున్నామని, అందుకోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికి అండగా నిలిచారని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలలో చదువుతున్న

..మిగతా 2లో

## రాజకీయ కారణాల్లేవ్..



### ప్లాన్ ప్రకారమే అమర్ హత్య

### బాలుడి హత్య కేసులో ముగ్గురు అరెస్ట్

### పరారీలో ఉన్న మరొకరి కోసం పోలీసుల వేట

### హత్యపై స్పందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల, జూన్ 17 (మనం న్యూస్): చెరుకుపల్లి మండలం రాజోలులో అవాంఛనీయ ఘటన జరిగిందని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బాలుడి హత్యపై ఎస్పీ మీడియాకు వివరణ ఇచ్చారు. శనివారం ఆయన బాపట్లలో మీడియాతో మాట్లాడుతూ

..మిగతా 2లో

## పిల్లికి ఉద్యోగం..

(మొదటిపేజీ తరువాయి)

తిరుగుతోంది. ఇతర ఆఫీసర్లతో సమానంగా ఈ పిల్లిని కూడా చూసుకుంటున్నారు సిబ్బంది. దీని పని ఏంటంటే.. ప్రయాణికుల ఆందోళనను తగ్గించడం. విమాన ప్రయాణంలో భయాందోళనకు గురయ్యే వారు మోరిస్‌తో కాసేపు గడిపితే చాలు టెన్షన్ మొత్తం పోతుందట. ఆపై భయపడకుండా విమాన ప్రయాణం చేయొచ్చని అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం ఆ పిల్లికి ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చినట్లు వారు తెలిపారు.

## జాతీయ నీటి అవార్డుల ప్రదానోత్సవం



న్యూఢిల్లీ/అమరావతి, జూన్ 17 (మనం న్యూస్): దేశరాజధాని ఢిల్లీలో జాతీయ నీటి అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. శనివారం ఉప రాష్ట్రపతి జగదీప్ దనకడ్ ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఉత్తమ రాష్ట్రంగా మధ్యప్రదేశ్ మొదటి బహుమతి అందుకుంది. అలాగే ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. ఉత్తమ జిల్లాల్లో తెలంగాణాలోని ఆదిలాబాద్ జిల్లాకు మూడవ అవార్డ్ లభించింది. గ్రామపంచాయతీ కేటగిరీలో దేశంలో ఉత్తమ గ్రామ పంచాయితీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాథ పురం గ్రామానికి అవార్డ్ దక్కింది. నీటి విధానాలను అవలంభించడం ప్రజల్లో అవగాహన కల్పించినందుకు భద్రాది కొత్తగూడెం జిల్లా జగన్నాథ పురం గ్రామంకు అవార్డు వరించింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకడ్ చేతుల మీదగా జగన్నాధపురం సర్పంచ్ గడ్డం భవాని, పంచాయితీ సెక్రటరీ షేక్ ఇబ్రహీం ఈ అవార్డును అందుకున్నారు. నీటి నిర్వహణ, సంరక్షణలో ఏపీలోని చాగలమర్రి కస్తూర్బా స్కూల్‌కు రెండవ బహుమతి లభించింది. హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీకి రెండవ అవార్డ్ దక్కింది. ఉత్తమ పరిశ్రమగా తిరుపతిలోని సీసీఎల్ ఇండియా లిమిటెడ్‌కు మూడవ బహుమతి దక్కింది. ఉత్తమ స్వచ్ఛంద సంస్థల విభాగంలో అనంతపురం ఏషియన్ ప్రాటేర్నాకు ప్రత్యేక అవార్డ్‌ను అందజేశారు.

## లండన్‌లో తెలంగాణకు గ్రీన్ యాపిల్ అవార్డు

లండన్, హైదరాబాద్, జూన్ 17 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ లండన్‌లో గ్రీన్ యాపిల్ అవార్డులను అందుకున్నారు. మొజాంజాహీ మార్కెట్, సచివాలయం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్, యాదగిరిగుట్ట దేవాలయానికి గ్రీన్ యాపిల్ అవార్డులు వచ్చాయి. ఇంటర్నేషనల్ బ్యూటిఫుల్ బిల్లింగ్స్ క్యాటగిరీలో ఈ అవార్డులు లభించాయి. దేశంలోని నిర్మాణాలు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకోనుండడం ఇదే తొలిసారి కాగా, ఒక్క తెలంగాణకే ఐదు విభాగాల్లో అవార్డులు రావడం తెలంగాణకు దక్కిన మరో ఘనత. ఇక్కడి భవనాల డిజైన్, ఆర్కిటెక్చర్ ప్రతిభకు ఈ అవార్డులు అద్దం పడుతున్నాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం ఇప్పటికే వరల్ గ్రీన్సిటీ అవార్డ్(2022), ట్రీ సిటీ ఆఫ్ ద వరల్ అవార్డ్ (2021), లివింగ్, ఇన్‌క్లూజన్ అవార్డ్-స్మార్ట్సిటీ ఎక్స్‌పో వరల్ కాంగ్రెస్(2021) వంటి ప్రపంచస్థాయి అవార్డులను సొంతం చేసుకున్నది.

## సీఎం పదవి ముష్టి వేస్తే రాదు

- జనసేనానిపై ఎదురుదాడికి దిగిన మంత్రులు

అమరావతి, జూన్ 17 (మనం న్యూస్): సిఎం పదవి అడుక్కుంటే వచ్చేది కాదని, ముష్టితో రాదని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ గుర్తించాలని మంత్రులు విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్‌కు రాజకీయ పరిపక్వత లేదని మంత్రులు మండిపడ్డారు. జనసేనాని రాజకీయ లక్ష్యం ఏమిటో అర్థం కాకుండా మాట్లాడుతున్నారని మంత్రి ఆదిమూలపు సురేష్ విమర్శించారు. ప్రజల కోసం పోరాడతాడని గతంలో ప్రజలు అనుకునేవారని, స్వార్థం కోసమే అసెంబ్లీలో అడుగుపెట్టాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్ తన భావజాలం మార్చుకుంటే మంచిదని ఆయన సూచించారు. పవన్ ఎప్పటికీ వనవాసంలో ఉండే వ్యక్తే అన్నారు. రాజకీయాల్లో పవన్ విఫలమయ్యారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ తన యజమాని చంద్రబాబు మెప్పుకోసం తాపత్రయపడుతున్నారని మంత్రి దాడిశెట్టి రాజా విమర్శించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పవన్ పెట్టిన రెండు మీటింగ్‌లు అట్టర్ ప్లాప్ అయ్యాయని చెప్పారు. ఇండిపెండెంట్‌గా చాలా మంది గెలిచారని, పార్టీ పెట్టి కూడా పవన్ గెలవలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. పవన్ ఎక్కడ పోటీ చేస్తారో ఆయనకే క్లారిటీ లేదన్నారు. అందుకేపవన్ కళ్యాణ్‌ను ఆ పార్టీ నేతలు మానసిక వైద్యుల దగ్గరికి తీసుకెళ్లాలని సూచించారు.. పవన్ తిరిగేది ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో..ఇప్పటికీ రెండు చోట్ల బహిరంగ సభలు పెడితే రెండు చోట్ల ఫెయిల్ అంటూ విమర్శించారు. కనీసం పవన్ సభకు 4 వేల మంది కూడా రావడం లేంటూ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి పదవి ప్రజలు ఇవ్వాలి తప్ప, ముష్టి అడిగితే వచ్చేది కాదని మరో మంత్రి సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. తాను అసెంబ్లీకి వెళ్లడానికి ఎవరు ఆపుతారంటూ పవన్ కళ్యాణ్ అంటున్నారని.. ఇంతకీ పవన్ తాను ఎమ్మెల్యేగా గెలిచేందుకు తిరుగుతు న్నాడా? లేక తన ఎమ్మెల్యేల్ని గెలిపించేందుకా? అనే క్లారిటీ లేదన్నారు. అసలు పవన్ కళ్యాణ్ ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని ప్రశ్నించారు. వారాహి యాత్ర అసంబద్ధమైనదని.. చెప్పుల గురించి మాట్లాడుతున్న పవన్.. తన పార్టీ గుర్తు గురించి మాట్లాడాలన్నారు. చెప్పులు మర్చిపోతే తెచ్చుకోవచ్చు కానీ.. పార్టీ గుర్తు పోతే ఎలా? అని ప్రశ్నించారు. ముందు మీ పార్టీ గుర్తు పోయిందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని పవన్‌ని సూచించారు. పార్టీ గుర్తు ఎక్కడుండో, ఎలక్షన్ కమీషన్ ఎవరికి కేటాయించిందో తెలుసుకోవాలని చెప్పారు. తనని సీఎం చేయాలని కోరుతున్న పవన్.. ఎన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తాడు? అని నిలదీశారు. ముఖ్యమంత్రి కావాలంటే రాష్ట్రం మొత్తం పోటీ చేయాలని, కేవలం 30 నియోజకవర్గాల్లో పోటీ చేస్తే సీఎం కాలేరని పవన్‌కి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి పదవిపై కూడా పవన్ కళ్యాణ్ పిఠాపురంలో కీలక వ్యాఖ్యలు చేశారు.

# వాయుసేన సేవలు అద్భుతం



(మొదటిపేజీ తరువాయి)

పరేడ్‌లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శనివారం పరేడ్ నిర్వహించారు. కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. క్యాడెట్ల నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్‌కు రివ్యూయింగ్ అధికారికంగా రాష్ట్రపతి వ్యవహరించడం ఇదే తొలిసారి. క్యాడెట్లకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారి సేవలను క్యాడెట్లు గుర్తించుకోవాలన్నారు. నగరంలోని దుండిగల్‌లో జరిగిన ఎయిర్ ఫోర్స్ అకాడమీ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో రాష్ట్రపతి ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ వైమానిక దళం అన్ని శాఖల్లోనూ మహిళా ఆఫీసర్లను రిక్రూట్ చేయడం సంతోషకరమన్నారు. మహిళా ఫైటర్ పైలెట్ల సంఖ్య భవిష్యత్తులో మరింత పెరగనున్నట్లు ఆమె వెల్లడించారు. ఏప్రిల్‌లో తేజ్‌పూర్



ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో సుఖోయ్ 30 ఎంకేఐ ఫైటర్ జెట్‌లో విహరించినట్లు ఆమె తెలిపారు. దాదాపు 30 నిమిషాల పాటు ఆ జెట్‌లో బ్రహ్మపుత్రి, తేజ్‌పూర్ లోయల్లో విహరించానని, హిమాలయాల అద్భుతాలను వీక్షించినట్లు ఆమె తెలిపారు. సముద్ర మట్టానికి రెండు కిలోమీటర్ల ఎత్తులో దాదాపు గంటకు 800 కిలోమీటర్ల వేగంతో ఎగరడం గొప్ప అనుభూతిని మిగిల్చినట్లు ముర్ము తెలిపారు. భవిష్యత్తు యుద్ధాలను దృష్టిలో పెట్టుకుని వైమానిక దళం ముందుకు సాగుతున్నట్లు ఆమె తెలిపారు.

# పేదరికం లేని సమాజం కావాలి

హైదరాబాద్, జూన్ 17 (మనం న్యూస్): టెక్నాలజీ సమ ర్థంగా వినియోగించుకుంటే వ్యక్తులు, ప్రభుత్వాలు, సంస్థలు. ఎవరైనా మంచి ఫలితాలు పొందుతారని పేర్కొన్నారు. తాను మొదటి సారి సీఎం అయిన సమయంలో భవిష్యత్‌లో ఐటీలో ఉన్న అవకాశాలను గుర్తించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు పలు అంశాలపై ప్రసంగించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ కట్టడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడాను. ఇండియన్స్‌కు ఉన్న సమర్థతల గురించి విస్తృతంగా ప్రచారం చేశాను. కంపెనీలకు ఇక్కడ ఉన్న మానవ వనరుల గురించి చెప్పాను. ఇండియన్స్‌కు ఇంగ్లీష్‌లో, మ్యాథ్స్‌లో ఉన్న సమర్థత గురించి వివరించాను. అదే సమయంలో ట్రిపుల్ ఐటీతో సహా పెద్ద సంఖ్యలో ఇంజనీరింగ్ కాలేజీలు ప్రారంభించాను. తద్వారా పెద్ద ఎత్తున ఐటీ రంగ నిపుణులు అందుబాటులోకి వచ్చారు. అయితే కొన్ని సమస్యలు తీవ్ర ఇబ్బందికరంగా ఉండేవి. నాడు ఒక ఫోన్ కాల్ మాట్లాడాలి అంటే కూడా గంటలు, రోజులు పట్టేది. ఇవన్నీ కంపెనీల ఏర్పాటుకు ఆటంకాలుగా ఉండేవి. అప్పుడే ప్రధాని వాజ్ పేయితో మాట్లాడి డీ రెగ్యులేషన్ ఇన్ టెలికమ్యూనికేషన్ విధానాన్ని తీసుకువచ్చాను. సెల్ ఫోన్ల రాకకు నాంది పడింది. తద్వారా ఫోన్లు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. బిల్ గేట్స్‌తో మాట్లాడి మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను తీసుకువచ్చాను. నాడు ఐటీ విప్లవాన్ని తెలుగు జాతి సమర్థవంతంగా ఉపయోగించుకుంది. మరోవైపు మెరికల్లాంటి యువత




అవకాశాలను అందిపుచ్చుకుని దేశ విదేశాల్లో విస్తరించారు. నేడు విదేశాల్లో నాలెడ్జ్ ఎకానమీ ద్వారా భారతీయులు, తెలుగు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. ఒకప్పుడు మైక్రోసాఫ్ట్ లో ఉద్యోగిగా ఉన్న సత్య నాదెళ్ల నేడు ఆ సంస్థకు సీఈవో అయ్యారు. ఇప్పుడు టెక్నాలజీ ఉన్నత స్థితిలో ఉంది. దీన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. పేదరిక నిర్మూలనకు సాంకేతికతను ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనేది చర్చించాలి. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి కృషి జరగాలి. ఇటువంటి సదస్సులు, జీఎస్టీ వంటి వేదికలు దానికి ప్రణాళికలు రూపొందించాలి. 1991లో తెలుగు వ్యక్తి, నాటి ప్రధాని పీవీ ఆర్థిక సంస్కరణలు ద్వారా దేశం అనేక అవకాశాలను అందిపుచ్చుకుంది. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత పీపీపీ విధానాన్ని ప్రమోట్ చేశాను. మలేషియాలో రోడ్లు చూసి జాతీయ రహదారుల నిర్మాణానికి నాటి ప్రధానికి ప్రతిపాదనలు ఇచ్చాను. కేంద్రం డబ్బులు వెచ్చించే అవసరం లేకుండా రోడ్ల నిర్మాణంపై ప్రతిపాదనలు ఇచ్చి ప్రధానిని ఒప్పించాను. స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్ట్ ద్వారా తడ నుంచి చెన్నై వరకు మొట్టమొదట పీపీపీ విధానంలో రోడ్లు వేశాం. తరువాత కాలంలో ఈ విధానంతో జాతీయ రహదారుల రూపురేఖలే మారిపోయాయి. ఇదే విధానాన్ని రాష్ట్ర రహదారుల నిర్మాణంలో కూడా తీసుకువచ్చాం. మంచి ఫలితాలు వచ్చాయి. అనేక సవాళ్లను ఎదుర్కొని విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చాను. టెక్నాలజీ కారణంగా ఎండ్ల బండ్ల నుంచి డ్రైవర్ లెస్ కార్ల వైపు మనం ప్రయాణం చేస్తున్నాం. టెక్నాలజీ, పాలసీల సమర్థ



అమలు ద్వారా పేదరికం లేని సమాజం నిర్మించవచ్చు. సమాజంలో సమూల మార్పులు తేవచ్చు. అదే నా జీవిత లక్ష్యం. భారత దేశానికి ఉన్న అనేక బలాల కారణంగా 2047 నాటికి ప్రపంచ నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా మారుతుంది. పాలసీ మేకర్స్ సంప్రదాయ పద్ధతుల్లో ఆలోచిస్తే మంచి ఫలితాలు రావు చాట్ జీపీటీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి సాంకేతికతను మనం సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. మితిమీరిన టెక్నాలజీ వల్ల ఉద్యోగ భద్రతకు ప్రమాదం అనే వాదన తప్పు. ఉద్యోగ కల్పనలకు సాంకేతికత కొత్త మార్గాలను, అవకాశాలను సృష్టిస్తుంది. ఇటువంటి టెక్నాలజీ వల్ల కొన్ని సమస్యలు ఉన్నాయి అని వాటిని మనం దూరంగా పెట్టలేం. వాటిని నిలువరించే ప్రయత్నం చేసినా అది ఫలించదు. బయోటెక్నాలజీని నేను ప్రమోట్ చేసినప్పుడు కూడా అనేక ప్రశ్నలు వేశారు. కానీ నాడు దాన్ని ప్రమోట్ చేయడం వల్లనే నేడు కోవిడ్‌కు వ్యాక్సిన్ తీసుకురాగలిగారు. నేను విజనరీగా ఉండడం వల్ల సమాజానికి మంచి జరుగుతుంది. కానీ నన్ను అప్పుడు అర్థం చేసుకోకపోవడం వల్ల రాజకీయంగా నష్టం జరిగింది. పాలసీల ద్వారా లబ్ధిపొందిన వర్గాలు, ప్రజలు. సమాజానికి తిరిగి ఇవ్వడంలో భాగస్వాములు కావాలి. కానీ ఎందుకో, లబ్ది పొందిన ఆయా వర్గాలు ఆ మేరకు చొరవ చూపడం లేదు. డిజిటల్ కరెన్సీ రావాలి అనేది నా బలమైన కోరిక. పెద్ద నోట్లను రద్దు చేయాలి. తద్వారా మనీ లాండరింగ్, బ్లాక్ మనీ సహా అన్నిటికీ చెక్ పడుతుంది. అప్పుడు ప్రభుత్వాల ఆదాయాలు పెరుగుతాయి. తద్వారా పేద ప్రజలపై ప్రభుత్వాలు పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెట్టవచ్చు. సమర్థవంతమైన నాయకత్వంతోనే కుటుంబంలో అయినా, రాష్ట్రంలో అయినా, దేశంలో అయినా మార్పు వస్తుంది. రాజకీయాల్లోకి మంచి వ్యక్తులు రావాలి. అన్ని వర్గాల ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనాలి. ఓటింగ్ పెరగడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. తద్వారా దేశానికి మంచి నాయకత్వం అందుతుంది. మంచి ఫలితాలు వస్తాయి. పూర్ టు రిచ్ అనేది నా మనసుకు దగ్గరైన కార్యక్రమం. నాడు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ అనేది ఉంది. ఇప్పుడు నేను పీ-4 అంటున్నాను. అంటే పీపుల్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ అనేది రావాలి. సంపద సృష్టి కాకుండా దాన్ని అన్ని వర్గాలకు పంచేలా పాలసీలు ఉండాలి. తద్వారా పేదలు ధనికులుగా మారుతారు. పీ-4 వంటి విధానాలతో ఇండియా 2047 నాటికి ప్రపంచ నెంబర్ వన్ లేదా నెంబర్ టు దేశంగా నిలుస్తుంది. పేదలకు అండగా నిలవడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా మారాలి. అందుకు అవసరమైన పాలసీలు ప్రభుత్వాలు తీసుకురావాలి. తద్వారా పేదరికం లేని సమాజం సిద్ధిస్తుంది. సాంకేతికత మిళితంగా వివిధ రంగాలకు సంబంధించి 10 పబ్లిక్ పాలసీలు తీసుకురావాలి. ఆరోగ్యం, విద్య, విద్యుత్, వ్యవసాయం, ఏఐ, ఐఓటీ, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, సర్వర్ పాలసీ వంటి రంగాల్లో కొత్త పాలసీల రూపకల్పన జరగాలి.

# విద్యే పెట్టుబడి

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థుల ఫలితాలను మెరుగుపరచడం కోసం అనేక చర్యలు చేపడుతున్నారని మంత్రి బొత్స పేర్కొన్నారు. ఒక విద్యార్థి బాగా చదువుకొని అభివృద్ధి చెందితే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, ఆ విద్యార్థి చదివిన పాఠశాలకు మంచి పేరు వస్తుందని, తద్వారా జిల్లాకు, రాష్ట్రానికి కూడా మంచి పేరు వస్తుందని అన్నారు. మన రాష్ట్రంలో విద్యారంగంలో జరుగుతున్న అభివృద్ధిని అధ్యనం చేయడానికి ఇతర రాష్ట్రాల వారు కూడా రావడం మంచి పరిణామమని అన్నారు. శనివారం స్థానిక కస్పా హై స్కూల్‌లో జిల్లాస్థాయి ఆణి ముత్యాలకు నగదు బహుమతులను అందజేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలల్లో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అవార్డులు, పురస్కారాలు ఇచ్చేందుకు ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలుతో సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులనే కాకుండా వారి తల్లి దండ్రులను,వారికీ బోధించిన ఉపాధ్యాయులను కూడా సన్మానించడం ద్వారా మిగిలిన వారికీ స్ఫూర్తి కలుగుతుందని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఇద్దరు విద్యార్థులకు సమాన మార్కులు వస్తే నగదును పంచకుండా ఇద్దరికీ వేర్వేరుగా నగదు బహుమతిని అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఆణి ముత్యం కావాలని విద్యార్థులను ప్రోత్సహించడానికే ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయిలో పోటీ జరుగుతోందన్నారు. బై లింగువల్ టెక్స్ బుక్స్‌తో రెండు భాషల్లో తెలుగు, ఆంగ్లం ఒకేసారి బోధించడం జరుగుతోందని దీనివలన విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించగలరన్నారు. ఈ బోధనకు ఉపాధ్యాయులే ముఖ్యమని, చిత్త శుద్ధతో విద్యార్థులను తీర్చిదిద్ది సమాజ వికాశానికి తోడ్పడాలని కోరారు. విద్య కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు భాగస్వామ్యులై విద్యభివృద్ధికి తమ వంతు కృషి చేయాలనారు. ఃప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ పేదలకు, ధనికులకు తారతమ్యం లేకుండా అందరిని సమానంగా చూడాలనే విద్యా పరంగా అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి చేపడుతున్నారని అన్నారు. కుటుంభ యజమానికి పిల్లల్ని చదివించే భారాన్ని తగ్గించి తానూ ఆ భారాన్ని తీసుకున్నారని, అందుకే అమ్మ వొడి, విద్యా కానుక వంటి పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కంటి వెలుగు ద్వారా ప్రతి విద్యార్థికి పరీక్షలు జరిపి అవసరమైన వారికీ కంటి అద్దాలను అందజేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెరగడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలే కారణమని, అందుకు సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఒక లక్ష 45 వేల మంది పిల్లలకు జగనన్న విద్యా కానుక పథకం ద్వారా లబ్ది చేకురుతున్నన్నారు. పాఠశాలలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం కోసం నాడు నేడు ద్వారా మౌలిక వసతులను కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 392 పాఠశాలలలో స్మార్ట్ టివిల ద్వారా తరగతులు నిర్వహించడం జరుగుతోందన్నారు. పిల్లల ఆరోగ్యం కోసం జగనన్నా గోరుముద్ద, రాగి జావ పథకాలను అమలు చేస్తూ విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా ప్రభుతం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం, మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మెమెంటులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థి తల్లిదండ్రులను సత్కరించారు. పాఠశాలస్థాయి నియోజకవర్గ, జిల్లా స్థాయిలకు కలుపుకొని మొత్తంగా 46 లక్షల 28వేల రూపాయలు నగదుపురస్కారమును విద్యార్థులకు అందించడం జరిగింది. 0 వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో 10వ తరగ లో మొత్తం 330 మందికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఇంటర్మీడియట్ లో మొత్తం 1008 మందికి మొత్తం నిధులు 46 లక్షల 28,000 రూపాయలను అందజేశారు. మొదటి బహుమతి గాను రూ50,000, రెండవ బహుమతి గాను రూ.30,000, తృతీయ బహుమతిగాను రూ.15,000 అందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు, నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మయోర్లు, కర్పోరేటర్లు, జిల్లా విద్యా శాఖాధికారి లింగేశ్వర రెడ్డి, అవార్డులు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## రాజకీయ కారణాల్లేవ్..

(మొదటిపేజీ తరువాయి)

పదో తరగతి చదువే విద్యార్థి అమర్నాథ్‌ను పెట్రోల్ పోసి నిప్పు అంటించి చంపారన్నారు. దీనిపై హత్య కేసు నమోదు చేశామని, ఈ ఘటనలో నలుగురు పాల్గొన్నారని తెలిపారు. ప్రధాన నిందితుడు పాము వెంకటేశ్వరరెడ్డితో పాటు మరో ముగ్గురు కూడా ఈ హత్యలు పాల్గొన్నారన్నారు. వారిలో ముగ్గురిని అరెస్టు చేశామని, మరొకరు పరారీలో ఉన్నారని ఎస్పీ చెప్పారు. అమర్నాథ్ సోదరిని వెంకటేశ్వర రెడ్డి వేదిస్తున్నాడని, ఈ విషయం తెలుసుకున్న అమర్నాథ్.. తన సోదరిని వేధిస్తున్నట్లు అందరికీ ప్రచారం చేస్తున్నాడని వెంకటేశ్వరరెడ్డి ఆగ్రహించాడని, కక్ష పెంచుకుని అమర్నాథ్‌ను చంపడానికి కుట్ర చేశాడని ఎస్పీ తెలిపారు. ఈ ఘటనలో రాజకీయ కోణం ఏమీ లేదని, వ్యక్తిగతంగా జరిగిన ఘటన మాత్రమేనన్నారు. దీనికి రాజకీయ రంగు పులమొద్దని చెబుతున్నామన్నారు. గతంలో ఈ గొడవకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు లేదని, ఘటన జరిగిన కొద్ది గంటల్లోనే అనుమానితులను అరెస్టు చేశామన్నారు. క్లూస్ టీం రెండు సార్లు ఘటనా స్థలాన్ని పరిశీలించిందని ఎస్పీ తెలిపారు శుక్రవారం విద్యార్థి అమర్నాథ్‌ను పాము వెంకటేశ్వర రెడ్డి, మరో ముగ్గురు యువకులు కలిసి దారుణంగా హత్య చేశారు. ట్యూషన్‌కు వెళ్లి వస్తున్న విద్యార్థిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. విద్యార్థి హాహాకారాలతో స్థానికులు అక్కడకు చేరుకుని మంటలు ఆర్పి వేసి విద్యార్థిని ఆస్పత్రికి తరలించారు. అయితే తీవ్రంగా గాయపడిన విద్యార్థి మృతి చెందాడు. తన అక్కను వేధించడంపై ప్రశ్నించినందుకు అమర్నాథ్‌ను నిందితులు ఇంత దారుణంగా హత్య చేశారు. తనను ప్రశ్నించడంపై ఆగ్రహంతో స్నేహితులతో కలసి పాము వెంకటేశ్వర రెడ్డి... అమర్నాథ్‌ను పెట్రోలు పోసి తగలబెట్టాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కన్నబిడ్డ మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## జగన్ బ్రాండ్లను తరిమికొడతాం

(మొదటిపేజీ తరువాయి)

అడుగుతున్నారన్నారు. టీడీపీ హయాంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, అనేక సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు నియంత్రించి.. జగన్ బ్రాండ్లను తరిమి కొడతామన్నారు.

## 28న 'అమ్మ ఒడి'..

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేసింది. వ్యవసాయ భూమిలో మెట్ట అయితే 10 ఎకరాల్లోపు, మాగాణి భూమి 3 ఎకరాల్లోపు, రెండూ కలిపి ఉంటే 10 ఎకరాల్లోపు ఉండాలి. విద్యుత్ గరిష్ట వినియోగం నెలకు 300 యూనిట్లు మించనివారు కూడా అర్హులే. నాలుగు చక్రాల వాహన యజమానులకు సంబంధించి డ్రైవర్లు సొంతంగా నడుపుకునే ట్యాక్సీలతో పాటు ట్రాక్టర్లు, ఆటోలకు కూడా మినహాయింపునిచ్చింది. వీరు అమ్మఒడి పథకానికి అర్హులే. పట్టణాల్లో స్థిరాస్తికి సంబంధించి ఇంటి విస్తీర్ణం 1,000 చదరపు అడుగులు మించకుండా ఉంటే అమ్మఒడిని వర్తింపజేస్తారు. పదో తరగతి తర్వాత ఇంటర్మీడియెట్ కాకుండా పాలిటెక్నిక్, ట్రిపుల్ ఐటీ వంటి కోర్సుల్లో చేరేవారికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను అమలు చేస్తారు.

## ప్రజలు మీ మాటలు నమ్మరు

(మొదటిపేజీ తరువాయి)

చెయ్యలేదని దుయ్యబట్టారు. మళ్లీ రాయలసీమను అభివృద్ధి చేస్తామంటే, ప్రజలు నమ్మరని తేల్చి చెప్పారు. నంద్యాలలో బీజేపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం అయిన తర్వాత సోము వీర్రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోడ్లు వేసింది కేంద్రంలో ఉన్న తమ బీజేపీ ప్రభుత్వమేనని, రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఒక్క కిలోమీటర్ రోడ్డు కూడా వేయలేదని విమర్శిం చారు. ఏపీలో తాము అభివృద్ధి చేస్తే.. జగన్ సర్కార్ తమ స్టిక్కర్లు వేసుకుందని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగా లేవని, ఎంపీ ఫ్యామిలీనీ కిడ్నాప్ చేసినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఈ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందని.. అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. చివరికి.. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల్లో కూడా కుంభకోణాలకు పాల్పడుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## నీ గాజు గ్లాస్ సింబల్ పోయింది.. ముందు అది చూస్కో

- పవన్‌కు మాజీ మంత్రి పేర్ని నాని స్ట్రాంగ్ కౌంటర్

విజయవాడ: చెప్పులు పోతే ఎవరో ఒక ప్రొడ్యూసర్ కొని ఇస్తాడని, ముందు జనసేన గాజు గ్లాస్ సింబల్ పోయింది అది చూస్కోమని పవన్ కల్యాణ్కు మాజీ మంత్రి, వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే పేర్ని నాని సూచించారు. పవన్ వ్యాఖ్యలకు పేర్ని నాని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'అక్టోబర్ 18న వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్తే ఎవడో నా ఒక చెప్పు కొట్టేశాడు. ఎదురుగా పవన్ ఆఫీస్ ఉందని అనుమానించలేం కదా..? నా ఒక చెప్పు పోయి 9 నెలలు అవుతోంది. ఆ ఒక చెప్పు పట్టుకెళ్లినోడు దాంతో ఏం చేసుకుంటాడో..? చెప్పులు పోయి మూడ్రోజులకే పవన్ కంగారు పడుతున్నాడు. చెప్పులు పోతే ఎవరో ఒక ప్రొడ్యూసర్ కొనిస్తాడు. ముందు జనసేన పార్టీ గాజు గ్లాస్ సింబల్ పోయింది అది చూస్కో'' అని పవన్కు సూచించారు.

## పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు



కుప్పం, జూన్ 17, మనం న్యూస్ : కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా. సునిల్ రాజ్ జన్మదిన వేడుకల్లో భాగంగా శనివారం నాడు కుప్పం ఇంజనీర్ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బి.సి.ఎన్ సంస్థల అధినేత బి.సి.నాగరాజు, సి.ఇ.ఓ సాగర్ రాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సునీల్ రాజ్‌కి కళాశాల అధ్యాపక బృందం సన్మానం నిర్వహించి, కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సునీల్ రాజ్ జన్మదిన పురస్కరించుకొని ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నగదు బహుమతి మరియు స్టడీ మెటీరియల్స్ అందించడం జరిగింది. అదేవిధంగా శెట్టిపల్లి లో ఉన్నటువంటి విక్టరీ డఫ్ అండ్ డం పాఠశాల పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు , కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి , కుప్పం నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల , కుప్పం లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జూన్ 21న తిరుమల ఆస్థాన మండపంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

తిరుమల, జూన్ 17, మనం న్యూస్: తిరుమల ఆస్థాన మండపంలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుగనుంది. ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో యోగా శిక్షకులు ఇందులో యోగాసనాలు, వాటి వల్ల శారీరకంగా, మానసికంగా కలిగే ఉపయోగాలను తెలియజేస్తారు.ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్‌తోపాటు టీటీడీ ఉద్యోగులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్ 53 బెటాలియన్ డెప్యూటీ కమాండెంట్ ఆయుష్ దీపక్ ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## గో సంరక్షణ ట్రస్ట్‌కు లక్ష రూపాయలు విరాళం



కాణిపాకం, జూన్ 17, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం - 1,00,116/- రూపాయలు, దాత - శేఖర్ బాబు గారు, చీరాల, ప్రకాశం జిల్లా వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, తదితరులు ఉన్నారు.

## జగనన్న సురక్ష పథకంపై అవగాహన



తొట్టంబేడు, జూన్ 17, మనం న్యూస్: జగనన్న సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమం ను మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ బాబు వాలంటరీలకు సచివాలయ పరిధిలోని సిబ్బందికి మండల స్థాయి అధికారులు పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి వారికి జగనన్న సురక్ష పథకంపై అవగాహన తెలియజేశారు. గ్రామాలలో ఈనెల 23వ తారీకు నుంచి గ్రామసభలు ఏర్పాటు చేసి సచివాలయంలో ఆన్లైన్ సర్వీస్‌లో సమస్యలు పరిష్కరించని వాటిని గ్రామ సభల్లోనే పరిష్కరించాలని అన్నారు. గ్రామ సభలకు మొదటి గ్రూపుగా తాసిల్దార్, ఇఓపిఆర్డి, మండల సర్వే, రెండో గ్రూప్‌గా ఎంపీడీవో , పిఆర్ఏఈఈ, ఏపీఓ లను రెండు గ్రూపులుగా ఏర్పాటు చేసి గ్రామాలలో పర్యటిస్తారు అన్నారు.

## టిడిపి మహిళా కార్యకర్తలు మృతి



రామకుప్పం, జూన్ 17, మనం న్యూస్ : రామకుప్పం మండలం కేంచనబల్ల గ్రామానికి చెందిన ఒక మహిళా రామకుప్పం గ్రామానికి చెందిన ఒక మహిళా టిడిపి చెందిన ఇద్దరు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మండల టిడిపి అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామీ వీరు మృతికి సంతాప వ్యక్తం తెలిపి నివాళ్లర్పించారు చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పార్టీ తరపున భాధిత కుటుంబ సభ్యులకు 10 వేలు ఆర్థికసాహాయం అందించారు ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి విజయ్ బాలు వెంకట్రామరెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి తలరాత మార్చేది విద్య



- విద్య సమాజంలో అంటరానితనాన్ని పోగొట్టి సమానత్వాన్ని స్థాపిస్తుంది
- డిప్యూటీ సిఎం నారాయణస్వామి
- పెత్తందారు వ్యవస్థను రూపుమాపాలని విద్యకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి
- విద్యకు ఎంతైనా ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధం
- చిత్తూరు ఎంపి రెడ్డప్ప
- విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి
- 10 వ తరగతి అనంతరం విద్యార్థులు తీసుకునే నిర్ణయం వారి భవిష్యత్తును నిర్దేశిస్తుంది
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఉన్నత శిఖరాలను అందుకోండి
- జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్

చిత్తూరు, జూన్ 17, మనం న్యూస్: పేద వాడి తలరాతను మార్చే శక్తి విద్యకు ఉందని, విద్య సమాజంలో అంటరానితనాన్ని పోగొట్టి సమానత్వాన్ని ఏర్పరుస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మాత్యులు కె. నారాయణస్వామి అన్నారు. శనివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రం నందు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి ఇంటర్మీడియట్ లో మొదటి,రెండవ మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందించే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరు కాగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్.రెడ్డప్ప, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, మేయర్ అముద, జడ్పీ వైస్ చైర్మన్ రమ్య, ఐ సి డి ఎస్ రాయలసీమ జోనల్ చైర్మన్ శైలజా రెడ్డి, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్మన్ భారతి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రతి పేద వాడి పిల్లలు కలెక్టర్లు, ఎస్.పి లు, డాక్టర్లు, ఇంజినీర్లు వంటి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆశయమని తెలిపారు. కుల, మత, ప్రాంత, పార్టీ లకు అతీతంగా పేదరికాన్ని మాత్రమే అర్హతగా భావించి పేద వారి అభ్యున్నతికి ముఖ్యమంత్రి పాటుపడుతున్నారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా విద్య



కొరకు ముఖ్యమంత్రి రూ.60,329 కోట్లు ఖర్చు పెడుతున్నారని తెలిపారు. జగనన్న ఆణి ముత్యాలు పథకం ద్వారా నియోజకవర్గం పరిధిలో 10 వ తరగతిలో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విద్యార్థులకు వరుసగా రూ.15,000, రూ.10,000, రూ.5,000 నగదు పురస్కారంతో పాటుగా మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మొమెంటుతో వారి తల్లిదండ్రులను దుస్సాలువతో సన్మానం, ఇంటర్మీడియట్ లో మొదటి,రెండవ మూడు బహుమతులు సాధించిన వారికి ఒక్కొక్కరికి రూ.15,000 లు, అలాగే జిల్లా స్థాయిలో పదవ తరగతిలో మొదటి బహుమతి గాను రూ50,000, రెండవ బహుమతి గాను రూ.30,000, తృతీయ బహుమతి గాను రూ.15,000, ఇంటర్మీ డియట్‌లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.50,000 లు నగదు బహుమతి గా అందిస్తూ మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మొమెంటు ప్రదానం చేయడం జరుగుతున్నదని తెలిపారు. వీటితో పాటు నాడు - నేడు, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, జగనన్న గోరుముద్ద, ఇంగ్లిష్ మీడియంలో విద్య వంటి కార్యక్రమాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. చిత్తూరు ఎంపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటున్నారని తెలిపారు. పెత్తందారు వ్యవస్థను రూపుమాపాలని అందుకు విద్యకు పెద్దపీట వేస్తూ ప్రతి పేదవారి పిల్లలు చదువుకోవాలని, విద్య కొరకు ఎంతైనా ఖర్చు పెట్టడానికి తానూ ఎల్లప్పుడూ ముందుంటానని ముఖ్యమంత్రి అంటుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని తమ ఊరికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు కావాలని సూచించారు. విద్యా పరంగా జిల్లాను అభివృద్ధి చేయడం లో జిల్లా కలెక్టర్ ప్రధాన పాత్ర పోషిస్తారని తెలుపుతూ జిల్లాల విభజన అనంతరం చిత్తూరు జిల్లాలో నవోదయ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలమంజూరులో భాగంగా కేంద్రీయ విద్యాలయనికి స్థలాన్ని కేటాయింపులో కలెక్టర్ గారి చొరవను అభినందించారు. జిల్లా లోని నవోదయ పాఠశాలలను డిఈఓ తరచూ సశీదర్శించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, 10 వ తరగతి అనం తరం విద్యార్థులు తీసుకునే నిర్ణయం వారి భవిష్యత్తును నిర్దేశిస్తుందని తెలిపారు. 10వ తరగతి అనంతరం విద్యార్థులకు ఉన్న రెండు సంవ త్సరాల కాలం వారి జీవితంలో అతి ముఖ్యమైన అంకం అని, ఇంటర్ మీడియట్ రెండు సంవత్సరాలు చాలా క్లిష్టమైన దశ అని, ఈ దశలో వచ్చే దురాలోచనలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. బాహ్య ప్రపంచంతో పోటీ పడాలన్నా, జీవితాన్ని సంతోషంగా ఆస్వాదిం చాలన్నా తదుపరి ఉన్న 10 సంవత్సరాలు చాలా ముఖ్యమైన కాలంగా గుర్తించి పట్టుదలతో చదువు కోవాలన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో విద్యలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి తగిన మార్గాన్ని ఎంచుకుని, ఇతరులు ఈర్ష్య పడేలా ఎదగాలన్నారు. జగనన్న ఆణిముత్యాలు ద్వారా బహుమతి పొందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు మంచి భవిష్యత్తు కొరకు 10 వ తరగతి అనంతరం సరియైన నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. దుర్వ్యసనాలకు దూరంగా విద్యాభ్యాసానికి దగ్గరగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మంచి స్థాయిలో ఉండడానికి ప్రధాన కారణం ఉపాధ్యాయులే.. అందుకే తల్లిదండ్రుల తరువాతి స్థానం ఉపాధ్యాయులదే అని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలను కూడా అలవాటు చేసుకోవాలన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ 10 వ తరగతి, ఇంటర్మీడియట్ లో మొదటి మూడు ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ద్వారా నగదు అందించి సత్కరించడం జరుగుతున్నదన్నారు. విద్యార్థులకు సరస్వతి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. విద్యార్థులను ఉన్నత స్థాయిలో చూడాలన్నది ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కల అని, దీనికి పేదరికం అడ్డు కాకూడదు అని విద్యార్థుల కొరకు అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పలు పథకాలను ప్రవేశ పెట్టారు. వీటితో పాటు ప్రజా సంక్షేమం కొరకు నవరత్నాలు ద్వారా అవ్వా తాతలకు పించన్ లు, రైతు భరోసా, పేదలందరికీ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో ఆనందాలు నింపుతున్నాయన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థానాలలో నిలిపేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు పాటుపడుతున్నారని, విద్యార్థులు విదేశాల్లో విద్యను అభ్యసించడానికి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ను ప్రవేశ పెట్టారని తెలిపారు. ఐ సి డి ఎస్ రాయలసీమ జోనల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి చేయడం జరిగిందని విద్యా సంక్షేమంలోభాగంగా అమ్మబడి,నాడు-నేడు,వసతి దీవెన కార్యక్రమాలను అమలు చేస్తూ ఒక మేనమామగా విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, డి ఈ ఓ విజయేంద్ర రావ్, సమగ్ర శిక్ష ఎ పి సి వెంకట రమణా రెడ్డి, సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ డిడిలు రాజ్యలక్ష్మి ,రబ్బానీ భాషా, మూర్తి, గురుకుల పాఠశాల డి సి ఓ జయ భారతి, డి ఐ ఈ ఓ దయానంద రాజు, సంబంధింత అధికారులు, ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

## వైద్య అధికారులు బాధ్యతగా చేపట్టి కుష్టు నిర్మూలనకు కృషి చేయాలి




తిరుపతిటౌన్, జూన్ 17, మనం న్యూస్: జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం క్రింద జిల్లాలో ఈ నెల 26 జూన్ నుండి 16 జూలై వరకు చేపడుతున్న కుష్టు వ్యాధి నిర్ధారణ అవగాహన కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టాలని డి ఎం హెచ్ ఓ, శ్రీహరి మరియు జిల్లా టిబి, ఏయిడ్స్ మరియు లెప్రసి అధికారి అరుణ సులోచనా దేవి సంబంధిత వైద్య అధికారులను ఉద్దేశించి అన్నారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుష్టు వ్యాధి నిర్మూలన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మరియు జిల్లా కుష్ఠు నిర్మూలన అధికారి మాట్లాడుతూ కుష్టు వ్యాధి గుర్తింపు కొరకు ఇంటింటి సర్వే కార్యక్రమం ఈనెల 26 నుండి వచ్చే నెల జూలై 16 వరకు వైద్య శాఖ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గృహ సందర్శన చేసి కుష్టు వ్యాధి లక్షణాల పై స్వీయ పరీక్ష చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి, స్క్రీనింగ్ నిర్వహణ చేపట్టుటకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ వ్యాధి అంటువ్యాధి కాదని కొన్ని లక్షణాలను గుర్తించిన మేరకు ఈ వ్యాధి నిర్ధారణ చేయవచ్చని శరీరంపై స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు పొడలు, లావుగా మారిన నొప్పితో కూడిన నరములు, కాళ్ల లేదా చేతుల కండరాలలో బలహీనత, చేతులు పాదాలు నరములలో తిమ్మిర్లు అనిపించడం, నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలో పాదాలలో ఉండడం, కళ్ళు పూర్తిగా మూసుకోలేక పోవడం, చెవి తమ్మెలు మందంగా మారడం, చర్మంపై చెవి తమ్మెళపై బుడిపెలు ఉండడం లాంటి లక్షణాలు ఏమైనా ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని, ఈ పరీక్షల నిర్వహణ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా చేయబడి ఎండిటి మందులు అందజేయబడతాయని అన్నారు. కనీసం 6 నెలల నుండి గరిష్టంగా 12 నెలల చికిత్స తీసుకుంటే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని అన్నారు.కుష్టు వ్యాధిగ్రస్తులకు కావలసింది వైద్యం ఒకటే కాదనీ, మనోధైర్యం కూడా కావాలి అని తెలిపారు. ఈ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చని, గృహ సందర్శన కార్యక్రమంలో సంబంధిత వైద్య అధికారులు నిబద్ధతతో పనిచేసి కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తిరుపతి ని మార్చుటకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధారాణి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని శాంత కుమారి, డిసిహెచ్ఎస్ మణి, మెటర్నిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## శిల్ప కళాశాలను సందర్శించిన డిప్యూటీ సీఎం, దేవాదాయ శాఖ మంత్రి



తిరుపతి(టీటీడీ),జూన్ 17, మనం న్యూస్: టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర శిల్ప కళాశాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, టీటీడీఈవో ఎవి ధర్మారెడ్డితో కలిసి శనివారం సందర్శించారు. కళాశాల ప్రదర్శనశాలలో ఆలయ నిర్మాణము, శిల, సుధా, దారు, లోహ శిల్పాలు, సంప్రదాయ చిత్రలేఖనం, కలంకారీ పెయింటింగ్ విభాగాలను మంత్రి పరిశీలించారు. తెలుగురాష్ట్రాల్లో ఇలాంటి కళాశాల ఇంకెక్కడా లేదని ఈవో మంత్రికి తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు ఉచిత విద్య, భోజనం, హాస్టల్ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు లక్ష రూపాయలు వారి పేరు మీద బ్యాంక్ లో డిపాజిట్ చేసి, కోర్సు పూర్తి అయిన తర్వాత వడ్డీ తో సహా వారికి అందిస్తున్నట్లు ఈవో వివరించారు. కోర్సు పూర్తి అయ్యాక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎలా ఉన్నాయని మంత్రి ఆరా తీశారు. సనాతన శిల్ప శాస్త్రాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు టీటీడీ చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. అనంతరం రాతివిగ్రహాలు తయారుచేసే విభాగాన్ని పరిశీలించి, విగ్రహాల తయారీకి రాతిని సమకూర్చుకునే పద్ధతులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఈ నాగేశ్వరరావు, టీటీడీ సాంకేతిక సలహాదారు రామచంద్రా రెడ్డి, దేవాదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప,కళాశాల ప్రిన్సిపల్ వెంకట రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి నవరత్నాలు పథకాలు అందుతున్నాయి

- ఎమ్మెల్సీ భరత్





రామకుప్పం, జూన్ 17, మనం న్యూస్: రామకుప్పం మండలం కొంగనపల్లి గ్రామపంచాయితీ కోళ్లపల్లి వెంకటాపురం గ్రామాల్లో శనివారం ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడతూ సిఎం వై. ఎస్ జగ న్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి అందుతున్నాయాన్నారు శుక్రవారం కొంగనపల్లెలో గడపగడపకి కార్యక్రమంలో డ్రైనేజి సమస్య ఉందని వినతులు రావడంతో తక్షణమే 10 లక్ష్యలు నిధులు కేటాయించి శనివారం డ్రైనేజి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు అనంతరం కోళ్లపల్లి గ్రామం లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదాని తెలుసుకొని గ్రామవాలంటీర్ సక్రమంగా పని చేస్తున్నారా లేదాని తెలుసుకొని గడిచిన నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం నుండి వచ్చిన లబ్దివివారాలు పట్టికను అందజేశారు. కొన్ని సమస్యలను అదికార్ల సమక్షంలో అక్కడిక్కడే పరిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల వై. సి. పి అధ్యక్షుడు బాబురెడ్డి ఎం. పి. పి సుబ్రహ్మణ్యం జడ్. పి. టి. సి నితిన్ కొకన్వీనర్ చంద్రారెడ్డి చంగారెడ్డి సర్పంచ్ అరవింద్ ఎం. పి. టి. సి ప్రభాకర్ రెడ్డి వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి మరియు సుగుణప్ప నాగరాజు సచివాలయ సిబ్బంది వై. సి. పి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నేడు బంధార్లపల్లి గ్రామ పంచసియితిలో నేర్నెల్లి లింగాపురం గ్రామాల్లో గడపగడపకి మనప్రభుత్వం కార్యక్రమం జరుగుతుంది వై. సి. పి కుటుంబ సభ్యులు సంబంధిత అధికార్లు పాల్గొనాలని మండల వై. సి. పి అధ్యక్షుడు తెలియజేశారు.

# జగనన్న సురక్ష కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలి

- జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరు అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేద్దాం
- జిల్లా కలెక్టర్



తిరుపతి, జూన్ 17, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని వారికి పథకాలు పొందుటకు ఇంకనూ మిగిలిపోయిన లబ్ధిదారులకు పది రకాల సర్టిఫికెట్ లు అవసరమైన వాటిని సకాలంలో అందించేలా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరు అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి కోరారు. శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి సి ఎం సెక్రెటరీ ముత్యాల రాజు, అదనపు కార్యదర్శి భరత్ గుప్త గారు సంబంధిత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసి లతో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేయగా కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ జెసి డికె బాలాజీతో కలిసి సంబంధిత అధికారులతో హాజరయ్యారు. విసి అనంతరం కలెక్టర్ జగనన్న సురక్ష పథకం పై అధికారులతో మాట్లాడుతూ జిల్లా, మండల అధికారులు ఎంపిడిఓ లు, తాశిల్దార్లు, ఉప తసిల్దార్లు, ఈఓపిఆర్డిలు చురుకుగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. మండల, సచివాలయ స్థాయి అధికారులకు వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాల రూప కల్పన చేసి సంబంధిత అధికారులకు, వాలంటీర్లకు శిక్షణ పూర్తి చేయాలని, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్లు, ఉప కమీషనర్ లు వార్డు సచివాలయం పరిధిలోని వాలంటీర్లకు, సంబంధిత అధికారులకు శిక్షణ పూర్తి చేయాలని సూచించారు. వాలంటీర్లు ఈ నెల జూన్ 24 నుండి వారి పరిధిలోని అన్ని గృహాలను సందర్శించి అర్హులైన లబ్ధిదారులు ఇంకనూ మిగిలిపోయి ఉంటే వారికి వివిధ పథకాలకు సంబంధించి అవసరమయ్యే పది రకాల సర్టిఫికేట్లను గతంలో పొంద కుంటే వాటిని జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామ సచివాలయం లేదా పట్టణం అయితే సచివాలయం లేదా క్లస్టర్ సచివాలయం స్థాయిలో అందించేలా అధికారులు చర్యలు చేపదుతున్నరని ప్రజలకు తెలిపి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే లోపు శిక్షణ పూర్తి చేసి అన్ని విధాల సిద్ధంగా ఉండాలని అన్నారు. మార్గదర్శకాలు అందించబడిన వాటిని అనుసరించాలని సూచించారు.మండల ప్రత్యేక అధికారులు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. వాలంటిర్లు వారి పరిధిలోని గృహాల సందర్శనలో ప్రజలకు సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించాలని సంక్షేమ క్యాలెండర్ ప్రకారం ఈ సంవత్సర కాలంలో అమలయ్యే సంక్షేమ పథకాలు వారికి వర్తిస్తాయా లేదా అర్హులా కాదా అని వివరించి వాటికి అవసరమయ్యే సర్టిఫికేట్ లు పొందేలా దరఖాస్తులు పూరించి వాటిని సంబంధిత సచివాలయంలో తదుపరి చర్య కొరకు అందచేయాలని, సదరు సచివాలయం సిబ్బంది సంబంధిత శాఖ నుండి సర్టిఫికేట్ జగనన్న సురక్ష శిబిరం ఆ సచివాలయం పరిధిలో జరిగే నాటికి సదరు లబ్ధిదారులకు సర్టిఫికేట్‌లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా సచివాలయం వారీగా ఈ శిబిరాలు నిర్వహించే తేదీలను, నిర్వహించే ప్రాంతాల వివరాలను ప్రజలకు వాలంటీర్లు వివరించాలని, ఈ వివరాలు యాప్ నందు ఫీడ్ చేయాలని, వివిధ పథకాల క్యాలెండర్ మరియు అర్హత వివరాలు అందుబాటులో ఉంచుకుని పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా వాటికి అవసరమయ్యే సర్టిఫికేట్ లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిబిరం తేదీ నాటికి అందించలేకపోయిన సర్టిఫికేట్లను ఎస్ ఎల్ ఏ లోపు వారికి అందించేలా ఉండాలని తెలిపారు. ఈనెల జూన్ 24 నుండి వచ్చే నెల జూలై 31 వరకు ఈ కార్యక్రమాన్ని ఎంతో నిబద్ధతతో సమన్వయంతో ప్రజలలోకి ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్లి, జగనన్న సురక్ష శిబిరాలు విజయవంతం చేయాలని, క్యాంపు తేదీకి వారం ముందున మాత్రమే జగనన్న సురక్ష యాప్ ఓపెన్ ఐతుందని వారం పాటు వాలంటీర్లు నిర్వహించే గృహ సందర్శన సమయంలో లబ్దిదారుల వివరాలు వారు కోరుతున్న సర్టిఫికేట్లు మరియు వాటికి అవసరమయ్యే డాక్యుమెంట్లు సేకరించి యాప్ లో అప్లోడ్ చేయాలని, సంబంధిత పత్రాలను సచివాలయంలో సమర్పించాలని తెలిపారు. తదనుగుణంగా సచివాలయం సిబ్బంది సర్టిఫికేట్లు శిబిరం నిర్వహించే నాటికి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకొని ఈ బృహత్తర కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారిని కలెక్టర్ కు వివరిస్తూ జిల్లా వ్యాప్తంగా నేడు అన్ని మండలాలలో మండల, సచివాలయం సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారని, వచ్చే సోమవారం నాడు సచివాలయం స్థాయిలో వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామవార్డు సచివాలయ అధికారి సుశీల దేవి, డిప్యూటీ సిఈఓ జెడ్పీ ఆదిశేషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షులుగా కే.గంగయ్య



పాకాల, జూన్ 17,మనం న్యూస్: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ హ్యూమన్ రైట్స్ తిరుపతిజిల్లా ఉపాధ్యక్షులుగా పాకాలకు చెందిన కే గంగయ్య నియమితులయ్యారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి చంద్రయ్య శని వారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఇరంగారపల్లి పంచాయతీ, అడుసుపల్లి గ్రామం, పాకాల మండలానికి చెందినతిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు కే గంగయ్య మాట్లాడుతూ ఏఐసిసి హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ వరేందర్ కుమార్ పాల్ ఆధ్వర్యంలో,రాష్ట్ర ప్రెసిడెంట్ పి చంద్రయ్య సహకారంతో ఏఐసిసి హ్యూమన్ రైట్స్ లో జిల్లా ఉపాధ్యక్షులుగా రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షులుగా బాధితులు అప్పగించిన నేషనల్ ప్రెసిడెంట్ వరేందర్ కుమార్ పాల్ మరియు స్టేట్ ప్రెసిడెంట్ పి చంద్రయ్యకి నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు వారి పని వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే అవినీతి రహిత సమాజం మరియు సమాజ అభివృద్ధిని చూడవచ్చని అన్నారు. ఈ సందర్భంగా సమాజ సేవ చేయడానికి ఏఐసిసి హ్యూమన్ రైట్స్‌లో జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక అవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఉన్న నా పరిధిలో ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు తావు లేకుండా నా వంతు నేను కృషి చేస్తానని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు జరిగే అన్యాయాలను అరికట్టి వారికి అండగా ఉంటామని అన్నారు.ఏ మనిషికి అయినా మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు ఏఐసీసీ హ్యూమన్ రైట్స్ అండగా ఉంటుందని అన్నారు.ఎవరికైనా ఏదైనా సమస్య వచ్చినప్పుడు 8309518712ఈ నెంబర్కు సంప్రదించవచ్చని ,వారికి అండగా ఉంటామని తెలిపారు.

## ఉపాధి పనులు తనిఖీ చేసిన పిడి




తొట్టంబేడు, జూన్ 17, మనం న్యూస్ : మండలంలోని తొట్టంబేడు పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను తిరుపతి జిల్లా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక సంచారకులు శ్రీనివాస ప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ......ప్రతి ఒక్క కూలికి 272 రూపాయలు వచ్చే విధంగా కొలతలు వేయాలన్నారు. కూలీలకు 100 శాతం పని దినాలు కల్పించాలన్నారు. కూలీలు శాతం కూడా పెంచాలన్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు మజ్జిగ, నీళ్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు .అనంతరం కూలీలకు ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి ప్రేమ్ కుమార్, ఏపీవో సుజాత, ఈసీ మునిశేఖర్, టి ఏ లు మునిబాబు, అరుణ, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తొట్టంబేడు గృహ నిర్మాణ శాఖ ఏఈగా అలీ

తొట్టంబేడు, జూన్ 17, మనం న్యూస్: తొట్టంబేడు మండల గృహ నిర్మాణ శాఖ ఏఈగా అలీని నియమించారు. అలీ ఇంతకు మునుపు శ్రీకాళహస్తి మండల ఏఈగా విధులు నిర్వర్తించే వారు. తొట్టంబేడు మండల గృహ నిర్మాణ శాఖ ఏఈగా పని చేస్తున్న సుబ్రహ్మణ్యంను శ్రీకాళహస్తికి బదిలీ చేశారు.

## పశు భీమా.. పాడి రైతులకు ధీమా



వి కోట, జూన్ 17, మనం న్యూస్ : పాడి రైతులకు పశుభీమ పథకం బరోసా కల్పిస్తుందని పషుపోషకులు ఈ పథకం సద్వినియోగం చేసుకోవలని డిప్యూటీ డైరెక్టర్ అరిఫ్ ఉల్ల తెలిపారు ఈ సంధర్భంగా మాట్లాడుతూ పాడి పశువులకు ప్రమాదాలు సంభవిం చినప్పుడు పశువు మరణించితే రైతుల నష్టపోతారని, నష్టాన్ని పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం భీమా పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. చెల్లించవలసిన నగదు మొత్తంలో ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మినహా రైతులు మిగిలిన నగదు చెల్లించాలన్నారు. ఈ పతకం ద్వారా భీమా కట్టిన రైతుల పశువులు గొర్రెలు,మేకలు మరణిస్తే 15 రోజుల్లో భీమా మొత్తం పొందే అవకాశం ఉందని తెలిపారు.శనివారం వి.కోట పశు వైద్య శాలను సందర్శించారు. రైతులకి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వి.కోట, బైరెడ్డిపల్లి పశువైద్య సిబ్బందితో మాట్లాడుతూ పశు భీమ పతాకం గురించి రైతులకు వివరించి అవగాహన కల్పించాలని సూచించారు.పాడి రైతులు నష్టపోకుండా రైతులకు వివరించి పశువులకు భీమా చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు పశువైద్యులు జయశ్రీ,వెంకట సాయి పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగలా జగనన్న విద్యకానుక కిట్లు పంపిణీ కార్యక్రమం





రామసముద్రం, జూన్ 17, మనం న్యూస్: పండుగలా జగనన్న విద్యకానుక కార్యక్రమం. జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వ పాటశాలల్లో చదివే ప్రతి విద్యార్థి ఆణిముత్యమేనని ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు. శనివారం రామసముద్రం మండలం మినికి గోకుల్ కళ్యాణ మండపం నందు ఉన్నత పాఠశాలలో పదోతరగతి, ఇంటర్మీ డియట్ ఫలితాల్లో ప్రథమ విద్యార్థులకు బహుమతులు అందచేశారు. జగనన్న ఆణిముత్యాలు కిట్లు పంపిని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలో ఒక్కో విద్యార్థికి మూడు జతల యూనిఫాం,బూట్లు,సాక్సులు, స్కూల్ బ్యాగు,డిక్షనరీ తోపాటు తదితర వస్తువులను అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతి విద్యార్థికి ఈ జగనన్న విద్యాకానుక పథకం వర్తిస్తుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఈ జగనన్న విద్యా కానుక కిట్లను ఉచితంగా ప్రభుత్వం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.విద్యార్థులు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ విద్యారంగంలో వినూత్నమైన మార్పులకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు.దేశంలోఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. మన బడి, నాడు నేడు జగనన్న ఆణిముత్యాలు, జగనన్న గోరుముద్ద, అమ్మబడి, పథకంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ తీసుకొచ్చారన్నారు. ఈ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని,ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి,వైస్ ఎంపీపీ గంగాధర నాయుడు,బీసీ నాయకులు తిమ్మయ్య,సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి,కన్వీనర్ భాస్కర్ గౌడు, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, నంద, కొండూరు కృష్ణా రెడ్డి వాల్మీకి సంఘ అధ్యక్షుడు దొడ్డిపల్లి ఆనంద్, మినికి సర్పంచ్ సుబ్బారెడ్డి, రెడ్డెప్ప నాయుడు,కనగాని గేవన్న, రాధారెడ్డి యర్రపల్లి రమణ, సోము, రెడ్డెప్ప నాయుడు సర్పంచులు సుబ్బారెడ్డి, ఆదినారాయణ, శ్రీనివాసరెడ్డి, రత్నమ్మ, ఉదయ్ శంకర్ రెడ్డి,తిప్పరాజు, జీ కే చంద్ర, కొండూరు కృష్ణా రెడ్డి వాల్మీకి సంఘ అధ్యక్షుడు దొడ్డిపల్లి ఆనంద్, రెడ్డెప్ప నాయుడు,మండల నాయకులు రెడ్డీ వీరే గౌడ్ దిన్నిపల్లి రమేష్, వెంకటరమణ, మండల అధికారులు, తహసిల్దార్ దైవరాజన్, ఎస్ఐ చంద్రశేఖర్, ఎంఇఓ హేమలత, మునిస్వామి నాయక్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఐరాల మండలంలో సబ్ స్టేషన్లలో విద్యుత్ కమిటీలు సమావేశం




ఐరాల, జూన్ 17, మనం న్యూస్ : రైతులు ఆధ్వర్యంలో మద్యపట్లపల్లి ఏఈ బాలాజీ మరియు ఏఈ చలపతి ఆధ్వర్యంలో విద్యుత్ కమిటీ సమావేశం నిర్వహించబడింది సమావేశంలో ఏఈ గారికి రైతులు కరెంటు కోతులు లేకుండా తొమ్మిది గంటల కరెంటు నిధి రామంగా ఇవ్వాలని అన్నారు పూర్తయిన జగనన్న కాలనీలకు విద్యుత్ మరమ్మత్తులు మరియు విద్యుత్ మీటర్లను ఇవ్వాలని ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఎల్లంపల్లి చంద్రశేఖర్ నాయుడు అరుణ నగర్ కాలనీ ఎస్ రాజగోపాల్ మాజీ ఎంపీటీసీ దేవరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనసేన నేత చంద్రబాబును అరెస్టు చేయించడం దుర్మార్గం



- శ్రీకాళహస్తి సబ్ జైలులో కోటా చంద్రబాబును పరామర్శించిన టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, జూన్ 17, మనం న్యూస్: అన్యాయం గా అరెస్ట్ కాబడిన చంద్రబాబు కు అండగా ఉంటామన్న సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి,మనం న్యూస్. జనసేన నేత కోటా చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా భర్త చంద్రబాబుపై పోలీసులు కేసు బనాయించి జైలుకు పంపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి సబ్ జైలులో ఉన్న కోటా చంద్రబాబును శనివారం టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఆయనతో మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. కోటా చంద్రబాబుకు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సానుభూతి ప్రకటించారు. అదేవిధంగా శ్రీకాళహస్తిలోని వినుత కోటా ఇంటికి వెళ్లి పరామర్శించి ఆమెకు ధైర్యం చెప్పారు. ఇకపై ప్రజా సమస్యలపైనఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి చేసే అరాచకాలపైన ఉమ్మడి పోరు చేద్దామని చెప్పారు. ఇందుకు వినుత కోటా కూడా అంగీకరించారు. కాగా సబ్ జైలులో కోటా చంద్రబాబును పరామర్శించిన అనంతరం అక్కడే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తిలో జరిగే సంఘటనలు చూస్తే బాధ కలుగుతోందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బియ్యపు మధుసూదనరెడ్డి కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తనపై కూడా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజల సమస్య కోసందారి కోసం పోరాటం చేసిన జనసేన నేత కోటా చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి అరెస్టు చేయించి జైలుకు పంపడం చాలా దారుణమన్నారు. చంద్రబాబు ఏ తప్పు చేయలేదన్నారు. గాజులమండ్యం సీఐ ఆరోహణరావు ముందస్తు ప్రణాళికతో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డితో చేసుకున్న లోపాయికారి ఒప్పందం మేరకు జనసేన నేత చంద్రబాబుపై అక్రమ కేసు బనాయిం చారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ తరపున ఈ అక్రమ కేసును ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ అక్రమ కేసులు, అరాచకాలు పోవాలంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని శ్రీకాళహస్తిలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. కార్యక్రమం లో టీడీపీ నేతలు విజయ కుమార్, చెంచయ్యానాయుడు, కాసరం రమేష్, ప్రతాప్ రెడ్డి,కంఠ రమేష్, వజ్రం కిషోర్, షాకీర్ ఆలీ,నెమళ్లూరు బుజ్జి,రామకృష్ణ యాదవ్ కిట్టు, వినయ్, సుజిత్, రామకృష్ణ, లక్ష్మణ్, అనిల్,సురేష్,జమీద్ తదితరులు ఉన్నారు.

## ఆలయంలో హోమం

- వసంతాపురంలో ఘనంగా అంకాల పరమేశ్వరి అమావాస్య పూజలు



బంగారుపాళ్యం, జూన్ 17, మనం న్యూస్: బంగారుపాళ్యం మండల పరిధిలోని నల్లగాంపల్లి గ్రామపంచాయతీ వసంత పురం గ్రామం నందు వెలసిన అంకాల పరమేశ్వరి దేవాలయం నందు అమావాస్య పూజలను ఘనంగా నిర్వహించారు.శనివారం ఉదయం తిరుపతికి చెందిన నాగూర్ అమ్మ అభిషేక కార్యక్రమానికి ఉభయ దారులుగా వ్యవహరించారు. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన హోమం కార్యక్రమానికి రాజంపేట వాస్తవ్యులు నాగ రాజ ఉభయ దారులుగా వ్యవహరించారు. అదేవిధంగా తిరుపతికి చెందిన నారాయణ ప్రతినెల పూజలకు గాను విరాళాలను అందజేస్తూ ఉంటారు. ఈకార్యక్రమంలో పూజారులు ప్రభు అయ్యర్,శివాజీ స్వామి మరియు పరిసర గ్రామ ప్రజలు,భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధ ఆలయాలకు మహా కుంభాభిషేకాలు



శ్రీకాళహస్తి, జూన్ 17, మనం న్యూస్ : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయాలకు తొందరలో మహాకుంభాభిషేకలు నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి అనుబంధ ఆలయాల్లో జరుగుతున్న ఆధునీకరణ పనులను శనివారం పరిశీలించారు. శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోని అనుబంధ ఆలయాలు శ్రీ చక్రేశ్వర స్వామి, శ్రీ చల్లేశ్వర స్వామి, శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ కాలభైరవ స్వామి ఆలయాలఆధునీకరణ పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నం కలిసి పరిశీలించారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మునిరత్నం



కుప్పం, జూన్ 17, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ ఐదో వార్డ్ తంబిగానిపల్లికొట్టాలులో చనిపోయిన రాణమ్మ అంతిమ యాత్రలో పాడిని మోసి కరెంటు తీగలు తగిలి షాక్ కొట్టి చనిపోయిన ముగ్గురు రవీంద్ర, మునియప్ప, తిరుపతి కుటుంబాలను పరామర్శించి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని మట్టి ఖర్చులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున 30 వేల రూపాయలు అందించారు రెస్కోవారు మరియు ప్రభుత్వము తరుపున ఒక్కొక్కరికి పది లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని ఆ కుటుంబంలో ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసి ధైర్యం చెప్పిన కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు. ఆ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సంతాపం తెలియ జేశారు.

# హెచ్‌సిఎల్ టెక్ బి ద్వారా జిల్లాలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్

చిత్తూరు, జూన్ 17, మనం న్యూస్: హెచ్ సి యల్ టెక్ బి ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం హాల్ నందు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ జిల్లా మేనేజర్ గుణశేఖర్, డిఆర్డిఏ, పిడి. తులసి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, ఆర్ ఐ ఓ లతో కలసిఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో హెచ్ సి యల్ టెక్ బి సంస్థ ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో హెచ్ సి యల్ టెక్ బి సంస్థ ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, 2022 – 23 సంవత్సరం లోప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో 75% మార్కులతో పాస్ అయ్యి, మ్యాథమెటిక్స్ లో 60 శాతం మార్కులు వచ్చిన విద్యార్థులు అర్హులని తెలిపారు, హెచ్ సి ఎల్ టెక్ బి సంస్థ ద్వారా నిర్వహించే పరీక్షలో



పాస్ అయిన వారు అర్హులని తెలిపారు. ఆరు నెలలకు ఒకసారి 200 మంది యువతను ఎంపిక చేసి వారికి ఆరు నెలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,శిక్షణ సమయంలో ప్రతి నెలకు రు.10 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆరు నెలలు శిక్షణ పూర్తి చేసిన వారు ఫుల్ టైం ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉందని,సంవత్సరానికి రూ.1.70 లక్షల నుండి 2.20 లక్షలు పొందుతారని తెలిపారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్,డిఆర్డీఏ పిడి సమన్వయం చేసుకొని 1000 మంది చొప్పున యువతకు రెండు సార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికి సంబంధించి సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతనజిల్లా విద్యాశాఖ అధికారి, డిసిఒ, డిఆర్‌డి ఏ పి డి, ఆర్ఐఒ, సెట్విన్ సీఈవో, డిడి సంక్షేమ శాఖ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్లుతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 21వ తేదీ బుధవారం జిల్లా కలెక్టరేట్ నందు ప్రభుత్వ, ప్రవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి ప్రభుత్వ, ప్రవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ అందరు తప్పకుండా హాజరు కావాలన్నారు.హెచ్ సి యల్ టెక్ బి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పన పై ఈనెల 28న నాగయ్య కళాక్షేత్రం నందు యువత తల్లిదండ్రులకు ఒక్క రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబందితా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపి ఐఐసి జోనల్ మేనేజర్ సోని సుహాని,జిల్లా పరిశ్రమల జి.యం. సంజీవరాజు, స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ సరిత రెడ్డి, హర్ష ఏకాంబరం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్ళ నిర్మాణాలపై అలసత్వం వద్దు

- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూన్ 17, మనం న్యూస్ : తిరుపతి అర్బన్ నివాసితులకు కేటాయించిన జగనన్న ఇంటి నిర్మాణాలపై అలసత్వం వద్దని అధికారులకు, కాంట్రాక్టర్లకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత సూచించారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం మునిసిపల్ ఇంజనీర్లు, హౌసింగ్, రెవెన్యూ, ప్లానింగ్ అధికారులు, లే అవుట్ల నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లతో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ ఇప్పటికే అన్ని సమావేశాల్లోను జూలై నెలలో గృహ ప్రవేశాలకు జగనన్న ఇళ్ళ నిర్మాణాలను నిర్దేసించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని స్పష్టంగా తెలియజేసిన కూడా ఇంత వరకు అనుకున్న మేరకు లక్ష్యాలను చేరుకోకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపంగాను, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంగాను పరిగణించాల్సి వస్తుందన్నారు. తిరుపతి నగరంలోని అర్హులైన ప్రజలకు చిందేపల్లి, జీపాళెం, కల్లూరు, ఎం.కొత్తపల్లి, సూరప్పకశం, టిసి.అగ్రహారం ప్రాంతాల్లో నిర్మిస్తున్న జగనన్న ఇళ్ళను లే అవుట్ల వారిగా చర్చిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న జగన్న నిర్మాణాలను వేగవంతం చేయాలని, ప్రతి ఒక్క కాంట్రాక్టర్ జూలై 17 కల్లా తమకిచ్చిన లక్ష్యాల మేరకు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయవల్సిందేనని కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. ఇసుక తక్కువగా వున్నాయనే విషయాన్ని కాంట్రాక్టర్లు తెలియజేయగా, లే అవుట్లకు ఇసుకను పంపిణి చేసే కాంట్రాక్టర్ కు కమిషనర్ సూచనలు చేస్తూ ప్రతి లే అవుట్లలో ఇసుక డంపులను ఏర్పాటు చేయాలని, ఇకపై ఎక్కడ కూడా ఇసుక కొరత అనే మాట రాకుడదన్నారు. లే అవుట్లలో నీటి కొరతపై మాట్లాడుతూ రిపేర్లు అయిన బోర్లను వెంటనే మరమ్మతులు చేయించాలని అన్నారు. కావల్సినన్ని బోర్లను వేయించాలని, వాటికి మోటర్లు ఏర్పాటు చేసి ట్యాంక్ల నిర్మాణాల్లోకి నీటిని నిలవ చేయాలని, కాంట్రాక్టర్లకు నీటి కొరత రాకుండా



అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సిమెంట్, ఇటుకలు, ఐరన్ కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని లే అవుట్లపై నిరంతరం పర్యవేక్షణ వుండాలన్నారు. తిరుపతి వాసులకు కేటాయించిన జగనన్న ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసి త్వరలో జరుగు గృహ ప్రవేశాలకు సిద్దం చేయాలని హౌసింగ్ అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లలకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటె ండెంట్ ఇంజనీర్ మోహన్, హౌసింగ్ పి.డి వెంకటేష్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి కె.ఎల్.వర్మ, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, ఫైర్ అధికా రులు శ్రీనివాసరావు, శ్రీనాథ్ రెడ్డి, డిఈలు సంజీవ్ కుమార్, రవీంధ్ర రెడ్డి, దేవిక, గోమతి, మహేష్, హౌసింగ్ అధికారులు మోహన్ రావు, శ్రీనివాసులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుతాం, స్పందన సమస్యలకు పరిష్కారం చూపాలి



తిరుపతిటౌన్, జూన్ 17, మనం న్యూస్: రీ సర్వే ద్వారా రైతులకు వారి భూములపై స్పష్టమైన హక్కులు, రాళ్లు పాతడం ద్వారా రక్షణ కల్పిస్తున్నామని ప్రణాళికా బద్దంగా పూర్తి చేయాల్సిన భాద్యత వుందని , అలాగే జగనన్నకు చెబుతాం, స్పందలలో అందిన భూసమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి సర్వే అండ్ సెటిల్ మెంట్ కమిషనర్ సిద్దార్థ్ జైన్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో తిరుపతి , చిత్తూరు, నెల్లూరు జిల్లాల సర్వే డిపార్ట్ మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, జేసి డి కె బాలాజీ లతో కలసి సర్వే అండ్ సెటిల్ మెంట్ కమిషనర్ సిద్దార్థ్ జైన్ పలు అంశాల పై సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఏపీలో భూముల రీసర్వే ,భూమి రికార్డుల ఆధునికీకరణపై పలు సార్లు శిక్షణా తరగతులు ఇవ్వడం జరిగిందని , రీ సర్వే పూర్తి చేసి గ్రామాలకు సంబంధించిన డిజిటల్ రికార్డులు అందుబాటులోకి తీసుకువచ్చామని రికార్డుల స్వచ్ఛీకరణ ప్రధానంగా వుండాలని అన్నారు. అలాగే జగనన్నకు చెబుదాం లో అందిన భూసమస్యల పిర్యాదులను అర్థవంత పరిష్కారం చూపాలి, అర్జీదారు సంతృప్తి ప్రదానం అని అన్నారు. జిల్లాలలో అందిన పిర్యాదులు, అధికారులు ఇచ్చిన సమాదానాలు వంటివి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి పరిష్కారం చూపిన జవాబులపై వివరించాల్సిన అంశాలను సర్వే అధికారులు వివరించారు. దేశ చరిత్రలో బ్రిటీష్ ప్రభుత్వం తర్వాత తొలిసారి భూములను రీ సర్వే చేస్తున్నామని , ప్రతి భూ కమతానికి ఆధార్ నంబర్లా విశిష్ట సంఖ్యను కేటాయించడం జరుగుతోందని , భూ వివాదాలకు స్వస్తి పలకడం లక్ష్యంగా పని చేయాలని అన్నారు. రీసర్వే చేపట్టాల్సిన గ్రామాల్లో ప్రణాలికా బద్దంగా రైతులకు ముందస్తు అవగాహన కల్పించడం , కేసులకు సంబంధించి సర్వే చేయరాదని, స్టేటస్ కో వంటివి మినహా రీసర్వే నిర్వహించాలని అన్నారు. ఈ సమీక్షలో సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ ఎ డి జయరాజ్ , మూడు జిల్లాల సర్వే అధికారులు, మొబైల్ మేజిస్ట్రేట్‌లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రి చేద్దాం



- కలిసికట్టుగా సైనికుల్లా పని చేద్దాం

తిరుపతి, జూన్ 17, మనం న్యూస్ : 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని, బాధ్యత మన అందరిపై ఉందని ఆ దిశగా రాష్ట్రంలోని 650 మంది ఎంపీపీలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర ఎంపీపీల సంఘం కన్వీనర్ మేకల హనుమంత రావు తిరుపతి జిల్లా ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షురాలు వెంకటగిరి ఎంపీపీ తంబిరెడ్డి తనూజ శివారెడ్డి పిలుపునిచ్చారు. ఓ ప్రైవేట్ హోటల్లో శనివారం తిరుపతి జిల్లా ఎంపీపీల సంఘ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రాష్ట్ర కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కమిటీలను ఉద్దేశించి హనుమంతరావు మాట్లాడుతూ 2024లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జగన్ హయాంలో ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఎంపీ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో సంఘ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సంఘం జిల్లా అధ్యక్షురాలు తంబిరెడ్డి తనుజా శివారెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి నామీద పెద్ద బాధ్యత ఇచ్చినందుకు మేకల హను మంతరావుకి కమిటీ రాష్ట్ర జిల్లా కమిటీ నేతలకు తిరుపతి జిల్లా రాష్ట్ర స్థాయిలోని ప్రతి ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అలాగే ఎంపీపీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ మండల స్థాయిలోని ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించేందుకు నిరంతరం సైనికుల పనిచేస్తామని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా తంబిరెడ్డి తనుజ శివారెడ్డిని వెంకటగిరి సర్పం చుల సంఘం అధ్యక్షులు మస్తాన్ రెడ్డి ఉపాధ్యక్షులు సుధీర్ బాబు ఎంపిటీసీ శంకరయ్య మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కుమార్ యాతల సర్పంచ్ నాగోలు గిరిధర్ రెడ్డి సోమ సేనగుంట సర్పంచ్ రాజేంద్ర శేఖర్ రెడ్డి పెళ్లకూరు ఎంపీపీ శేఖర్ రెడ్డి వల్లివేడు సర్పంచి రామచంద్రారెడ్డి తిరుపతి జిల్లాలోని ఎంపీపీలు రాష్ట్ర జిల్లా ఎంపీపీల సంఘం నేతలు సభ్యులు శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినం దించారు.

## మదనపల్లిలో మహిళను కాపాడిన దిశా పోలీసులు

- కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

మదనపల్లి క్రైమ్, జూన్ 17, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా, మదనపల్లి తాలూకా పరిధిలో కాపురం ఉంటున్న పూజిత, మనోజ్ దంపతుల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి భార్యాభర్తల మధ్య మరోసారి తీవ్ర స్థాయిలో గొడవ జరిగింది. మనోవేదనకు గురైన పూజిత ఫినాయిల్ తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. స్థానికులు గమనించి ఎస్ ఓ ఎస్ కాల్స్ దిశాకు ఫోన్ చేయడంతో సంఘటన జరిగిన కొద్ది నిమిషాల్లోనే దిశ టీం బాధితురాలు ఇంటికి చేరుకున్నారు. ఫినాయిల్ సేవించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న పూజితను దిశ పోలీసులు స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. సరైన సమయంలో చికిత్స అందించడం వలన పూజిత ప్రాణాపాయ స్థితి నుండి బయటపడిందని సీఐ సత్యనారాయణ తెలిపారు. బాధితురాలు ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన వెంటనే దిశ ఎస్ఓఎస్‌కు కాల్ చేసి సమాచారం అందించిన స్థానిక మహిళలు రిజ్వాన, అమినాలను దిశ టీం అభినందించారు. నెల రోజుల క్రితమే తన ఫోన్‌లో దిశ యాప్‌ను డౌన్లోడ్ చేసుకున్నట్లు మహిళలు పేర్కొన్నారు. దిశకు కాల్ చేసిన వెంటనే నిముషాల వ్యవధిలో పోలీసులు వచ్చారని మహిళలు తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన పూజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మదనపల్లి పోలీసులు విచారణ చేపట్టారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు సన్మానం



బంగారుపాలెం, జూన్ 17, మనం న్యూస్: తవణంపల్లి మనం న్యూస్. తవణంపల్లి మండలంలోని నూతనగా పదవీ బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ గుణశేఖర్ రెడ్డికి తవణంపల్లి మండలం రెవిన్యూ సిబ్బంది తాసిల్దార్ సిబ్బంది వీఆర్వోలు ఆర్యులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది జడ్పిటిసి భారతి మధు. ఎంపీపీ గీత ప్రకాష్ రెడ్డి. మండల కన్వీనర్ హరినాద్ రెడ్డి. వైయస్సార్ పార్టీ పూతలపట్టు యూత నాయకుడు సాయి ఎస్సీ సెల్ నాయకులుపలువురు రాజకీయ నాయకులు అధికారులు ఘనముగా తవణంపల్లి మండలం తాసిల్దార్ గుణశేఖర్ రెడ్డికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని ప్రతి ఒకరికి అందుబాటులో ఉండి రాజకీయ నాయకులకు అధికారులకు అన్ని విధాల సహరిస్తామని తాసిల్దార్ గుర్నాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు

## బిజెపిని ప్రశ్నించేది బిఎస్పీనే

- 19 న మదనపల్లిలో ర్యాలీ
- బహుజన రాజ్యాధికార సభ



తిరుపతి ప్రెస్ క్లబ్, జూన్ 17, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన ప్రముఖ పార్టీలు వైసిపి , టిడిపి , జనసేనలు భాజాపాను ప్రశ్నించలేని దుస్థితిలో ఉన్నాయని, బిజెపిని ప్రశ్నించేది ఒక్క బీఎస్పీ నేనని బహుజన సమాజ్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్ , ప్రభాకర్ , వేణుగోపాల్ రాజు, స్థానిక నాయకులు జయ చంద్ర, వెంకటేష్, హనుమంత రాజులు తిరుపతి ప్రెస్ క్లబ్లో శనివా రం వెల్లడించారు. వీరు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ సాయంత్రం 5 గంటలకు మదనపల్లిలో తలపెట్టిన రాయలసీమ బహుజన రాజ్యా ధికార సభ, ర్యాలీని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

## సమయపాలన పాటించాల్సిందే



పాకాల, జూన్ 17, మనం న్యూస్: ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేస్తున్న సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయాలను పాటించాల్సిందేనని లేకుంటే చర్యలు తీసుకోగలమని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ శాస్త్రి సంబంధిత సిబ్బందిని హెచ్చరించారు. చిత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ దయాసాగర్ మరియు డిపో ఇన్స్ పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు శని వారం పాకాల పట్టణంలో గల వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొద్దిమంది సి బ్బంది రాత్రి వేళల్లో సమయపాలన పాటించడం లేదన్న ఫిర్యాదులు అందుతున్నాయని అట్టి వారిని గుర్తించి విచారించి చర్యలు తీసుకుంటున్నట్లు కూడా తెలిపారు. తాను మరియు తమ సీఐ లక్ష్మణరావు తనిఖీలకు వచ్చిన సమయంలో ప్రతి ఒక్కరూ హాజరుగా ఉండాలని లేనివారిపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బాటిల్ టు బాటిల్ తనిఖీ చేయడం వల్ల సంబంధిత సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయడానికి ఆస్కారం ఉండదన్నారు. ఆన్లైన్ ఆప్ ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీ లలో ఆయన వెంట అసిస్టెంట్ అకౌంటెంట్ మోహన్, వెరిఫికేషన్ ఆఫీసరు నాగరాజు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఎంపీపీ మావిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి



చంద్రగిరి, జూన్ 17, మనం న్యూస్ : చంద్రగిరి మండల పరిధిలో నరశింగాపురం గ్రామపంచాయతీకి చెందిన యం. చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. శనివారం స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం నింపారు. వారికి ఎంపీపీ మావిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అశ్విని ప్రవీణ్ కుమార్, సర్పంచ్ చెంచురత్నం, చంద్రగిరి డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, వార్డు మెంబర్ నాగార్జున పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదు

- చిత్తూరు ప్రభుత్వ, అపోలో మెడికల్ సూపరిండెంట్ లకు వినతి



చిత్తూరు, జూన్ 17, మనం న్యూస్ : చిత్తూరు ప్రభుత్వ ,అపోలో ఆసుపత్రిలో గత 20 సంవత్సరాలుగా శానిటేషన్, సెక్యూరిటీ, సూపర్వైజర్లుగా పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాల మెడికల్ సూపర్డెంట్ అరుణ్ కుమార్ కి అపోలో ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకత్వంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్న పారిశుద్ధ్యం సెక్యూరిటీ ,సూపర్వైజర్లుగా పని చేస్తున్న వారి నెలసరి జీతాల్లో పిఎఫ్ కోసం డిటెక్టివ్ చేసిన పీఎఫ్ డబ్బుల అరియర్స్ డబ్బులను కొంత మంది సిబ్బందికి మంజూరు చేసి మరి కొంతమంది సిబ్బందికి మంజూరు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ,అపోలో ఆసుపత్రిలో పని చేస్తున్న సిబ్బందికి ప్రభుత్వ జీవో549 ప్రకారం వేతనాలుమంజూరు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, గుర్తింపు కార్డు మంజూరు చేయాలని, సూపర్వైజర్లకు యూనిఫారం మంజూరు చేయాలని అనేకసార్లు రాతపూర్వకంగా ఇచ్చినప్పటికీ సమస్య ఇప్పటిదాకా పరిష్కారం కాలేదు అధికారులు చేస్తాం ,చూస్తాం, ప్రాసెస్ జరుగుతున్నదని చెప్పుతూ కాలయాపన చేస్తున్నారు తప్ప సమస్య పరిష్కారం కాలేదు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే వారం తర్వాత ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి చంద్ర, చిత్తూరు బ్రాంచ్ నాయకులు దామోదర్ రెడ్డి ,శంకరయ్య , రఘు తదితరులు పాల్గొన్నారు .

## శ్రీవాణి ట్రస్టుపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు అవాస్తవం



తిరుపతి, జూన్ 17, మనం న్యూస్: టీటీడీకి చెందిన శ్రీవాణి ట్రస్టుకు రూ.10 వేలు చెల్లిస్తే కేవలం రూ.300 లేక 200కు టీటీడీ బిల్లు చెల్లిస్తోందని మిగిలిన రూ.9 వేల పైచిలుకు మొత్తానికి బిల్లు ఇవ్వరని, అది ఎటు వెళ్తోందో తెలియదని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శుక్రవారం పితాపురంలోని వారాహి సభలో తప్పుడు వ్యాఖ్యలు చేయడం వాస్తవ విరుద్ధమని వైయస్సార్సీపీ లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షులు టి. మునిబాల సుబ్రమణ్యం (దొరబాబు ) దుయ్యబట్టారు. నిజానికి టీటీడీవారు శ్రీవాణి ట్రస్టుకు రూ.10 వేలు చెల్లిస్తే, రూ 10 వేలకు రసీదు ఇస్తున్నారని ఆయన వివరించారు. ఆన్ లైన్ లోకూడా శ్రీవాణి ట్రస్టు టిక్కెట్లు కొనుగోలు చేయచ్చని ఇందులో కూడా రూ.10 వేలు శ్రీవాణి ట్రస్టుకు, రూ.500 దర్శనం టికెట్ కని వివరించారు. వాస్తవాలకు భిన్నంగా పవన్ కళ్యాణ్ టీటీడీపై ఇలాంటి దుష్ప్రచారం చేయడం వల్ల భక్తుల్లో టీటీడీపై నమ్మకం తగ్గడమేగాక, భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని దొరబాబు హెచ్చరించారు. పవన్ వాస్తవాలు తెలుసుకోకుండా టీటీడీపై తప్పుడు ప్రచారం చేయడం తన అవివేకమని ఆయన ఎద్దేవా చేశారు. ఈరకమైన అవాస్తవాలు ప్రజల్లోకి పంపి టీటీడీని ఆపఖ్యాతి పాలు చేయడం మానుకోవాలని ఆయన పవన్ కు హితవు పలికారు. టీటీడీ పై అవాస్తవాలు ప్రచారం చేయడంవల్ల హిందువుల మనోభావాలు పవన్ దెబ్బ తీస్తున్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వం హిందూ దేవాలయా లపై కన్నేసిందని తప్పుడు ప్రచారం చేయడం మతసామారస్యాన్ని దెబ్బతీసినట్టేగాక, మత హింసను ప్రేరేపించినట్టేనని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పై క్రిమినల్ కేసు దాకలు చేస్తామన్నారు.

# విద్యారంగానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

- విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన
- విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న
- రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్





కర్నూలు ప్రతినిధి, జూన్ 17, మనం న్యూస్ : విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని జిల్లా కలెక్టర్ డా జి.సృజన ఆకాంక్షించారు. శనివారం సునయన ఆడిటోరియంలో జగనన్న ఆణి ముత్యాలు అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టరు సంజీవ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూల్ నగర మేయర్ బివై రామయ్య, కర్నూల్ నగర కమిషనర్ భార్గవ తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులతో ఉన్నత చదువులకు వెళ్తున్న విద్యార్థులను సన్మానించి వారి కష్టాన్ని, కషిని కింది తరగతి విద్యార్థులకు తెలియజేస్తే వారు కూడా మోటివేట్ అవుతారని, వారికి ప్రోత్సాహకంగా ఉంటుందని జగనన్న ఆణిముత్యాలు ద్వారా కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలో మొదటి మూడు స్థానాలు పొందిన 26 మంది పదవ తరగతి విద్యార్థులకు, 18 మంది ఇంటర్ విద్యార్థులకు పురస్కారాలు ఇవ్వడం జరిగిం దన్నారు. నిరుపేద పిల్లలు కూడా ఉన్నత విద్య అభ్యసించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకు వచ్చిందన్నారు. నాడు - నేడు కింద పాఠశాలలను అభివద్ధి చేయడం జరుగుతుందని, అలాగే అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన తదితర పథకాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో నిరక్షరాస్యత పారద్రోలాలని సూచించారు. బాల్య వివాహాలు చేయకుండా తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని సూచించారు. చదువుతున్న పిల్లలను ప్రోత్సహించాలని, అదే మన అందరి బాధ్యత అన్నారు. పిల్లలు కూడా కష్టపడి చదువుకోవాలన్నారు. కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం విద్యకు వైద్యానికి పెద్దపీట వేసిందని విద్యాపరంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిభకు పట్టాభిషేకం చేస్తున్నారని అందులో భాగంగానే పదవ తరగతి ఇంటర్మీడియట్ నందు ప్రతిభ చూపించిన విద్యార్థులకు జగనన్న ఆణి ముత్యాలులో భాగంగా పత్రాలను, నగదును, మెమొంటోలను అందజేస్తున్నారు. విద్యను అభ్యసించిన వారు ఎక్కడైనా ప్రోత్సహించబడతారని,. సమాజంలో చెడును పారదోలి అభివద్ధిని సాధించాలంటే అది విద్య వల్లనే సాధ్యం అవుతుందని అన్నారు. అక్షరాస్యులు చైనా దేశంలో 93% మన భారతదేశం లో 77%మే ఉన్నది. అక్షరాస్యులు కేరళలో ఎక్కువగా ఉండే వారిని అందుకని మన ఆంధ్రప్రదేశ్ లో కూడా అక్షరాస్యతను పెంచే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను మనబడి నాడు నేడు కింద సుందరంగా తీర్చిదిద్ది పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వం విద్యాపరంగా, అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన, గోరుముద్ద తదితర పథకాల ద్వారా విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి మంచి ఉపాధ్యాయుల చేత మెరుగైన విద్యను అందిస్తున్నారన్నారు. వీటన్నిటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, అవార్డ్సు తీసుకున్న వారి స్ఫూర్తిగా పెట్టుకొని వచ్చే సంవత్సరం మిగిలిన విద్యార్థులు కూడా అవార్డు తీసుకోవాలని పార్లమెంట్ సభ్యుడు విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని వారి పిల్లలతో రోజుకు ఒక గంట అయినా గడపాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేలా చేయవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ విద్యార్థుల కోసం అనేక రకాల కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. నగర మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ ఎక్కడైతే ఎక్కువగా విద్యను అభ్యసించిన వారు ఉంటారు ఆ ప్రాంతము ఆ రాష్ట్రము అభివద్ధి చెందుతుందని గమనించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఇప్పటికే విద్య అభివద్ధి కొరకు రాష్ట్ర బడ్జెట్లో దాదాపు 25% నుండి 30% వరకు ఖర్చుపెట్టినటువంటి మన ముఖ్యమంత్రి విద్య వ్యవస్థ కొరకు ఇప్పటికే దాదాపుగా 60 వేల కోట్లు ఖర్చు చేశారు మన ముఖ్యమంత్రి, దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థను, బాగా చదువుకున్న విద్యార్థులను ఎంకరేజ్ చేస్తున్నారు. మన ముఖ్యమంత్రి విద్యను అభ్యసించే వారికి పేదరికం అడ్డు రాకూడదని అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక లాంటి పథకాలను ప్రవేశపెట్టి అందరూ చదువుకునే అవకాశం కల్పించారు మన ముఖ్యమంత్రి. మున్సిపల్ కమీషనర్ భార్గవతేజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో మంచి ఆలోచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు వారు కష్టపడి పరీక్ష వ్రాసిన దానికంటే ఫలితాలను వచ్చినప్పుడు ఇతరులు అభినందించడం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. సదరు విషయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా, నియోజికవర్గ వారీగా నుంచి అత్యంత ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానిస్తూ, నగదు బహుమానం ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమం మొదటి ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులు వారి పడిన గుర్తించడం అయితే, రెండవది జిల్లాలో ఉన్న మిగతా విద్యార్థులు కూడా స్ఫూర్తి పొంది వారు కూడా అవార్డు తీసుకోవాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రతి పాఠశలలో నాడు-నేడు ద్వారా పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ టాయిలెట్స్, ఐఎఫ్పి ప్యానెల్స్ అందజేయడంతో పాటు తల్లిదండ్రులకు ఎటువంటి ఆర్థిక ఇబ్బంది కలగకుండా అమ్మ వడి పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అదే విధంగా వ్యవస్థాపక మార్పులు తెచ్చి సిబిఎస్ఈ, ఇంగ్లీష్ వ్యవస్థను తీసుకొని వచ్చి సమూల మార్పులను తెచ్చేలా దశల వారీగా జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు అధ్వర్యంలో కషి చేయడం జరుగుతోందన్నారు. 10 వతరగతిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు 3,000 రూపాయలు, రెండో స్థానంలో నిలిచిన వారికి 2,000 రూపాయలు, మూడో స్థానంలో నిలిచిన వారికి 1,000 రూపాయల పారితోషికం అందించడం జరిగింది. నగదు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్తో సత్కరించారు. ఇంటర్మీడియట్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు 50,000 రూపాయలు, రెండో స్థానంలో నిలిచిన వారికి 30,000 రూపాయలు, మూడో స్థానంలో నిలిచిన వారికి 10,000 రూపాయల పారితోషికం అందించడం జరిగింది. నగదు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మెమెంటోతో సత్కరించారు. పదవ తరగతికి సంబంధించి జిల్లా స్థాయిలో 26 మంది విద్యార్థులకు, ఇంటర్కి సంబంధించి 18 మంది విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మెమెంటోతో సత్కరించారు. ఇంటర్లో గ్రూపుల వారిగా ఉత్తమ ప్రతిభ చూపిన వారికి నగదు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మెమెంటో అందించారు. విద్యార్థులకు మొత్తం 16 లక్షల 78 వేల రూపాయల నగదు పురస్కారానికి సంబంధించిన మెగా చెక్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి, సర్వ శిక్ష అభియాన్ పిఓ వేణుగోపాల్ వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలు, విద్యార్థుల అభిప్రాయాలు

కర్నూలు సిటీ, జూన్ 17, మనం న్యూస్ :

**నగదు పురస్కారాలు అందించడం పట్ల చాలా సంతోషంగా ఉంది :**




**గడ్డం భాను ప్రకాష్ , టెన్త్ క్లాస్, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ కాలుబుగ్గ**

గడ్డం భాను ప్రకాష్ 10వ తరగతిలో ఉత్తమ మార్కులతో విజయం సాధించిన విద్యార్థి, కాల్వబుగ్గ ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్లో 10వ తరగతి చదివాను. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు నాకు జగనన్న ఆణిముత్యాలు కింద నగదు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మెమెం టో అందించి సత్కరించడం పట్ల చాలా సంతోషంగా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న అందించిన నగదు పురస్కారాన్ని ఇంటర్ ఉన్నత చదువులు చదివేందుకు ఉపయోగిస్తాను. నాతోపాటు మా తల్లిదండ్రులను కూడా సత్కరించడం ఎంతో గొప్ప విషయం. ఇందుకు ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలుపుతున్నాను.

**చాలా ప్రోత్సాహకంగా ఉంది :**



**కీర్తన, ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కర్నూలు**

నేను కర్నూలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివాను. నాకు 1000కి గాను 970 మార్కులు వచ్చాయి. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరచిన నాకు జగనన్న ఆణిముత్యాలు కింద 50 వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మెమెంటో అందించి సత్కరించడం పట్ల చాలా ఆనందంగా ఉంది. మా నాన్న చని పోయాడు, మా అమ్మ దేవాలయంలో చిన్నపాటి ఉద్యోగం. జగనన్న ఆణిముత్యాలు కింద అందించిన నగదు పురస్కారాన్ని ఉన్నత చదువులు చదివేందుకు కోసం, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం ఉపయోగించుకుంటాను. నగదు పురస్కారాలను విద్యార్థులకు అందిం చడం గొప్ప విషయం. పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం జగనన్న ప్రభుత్వం ఎంతగానో కషి చేస్తోంది. ఇందుకు సీఎం జగనన్నకు ధన్యవాదాలు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం




గడివేముల, జూన్ 17, (మనం న్యూస్) : క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ధఢంగా ఉండేందుకు దోహదపడతాయని శ్రీ రాజరాజేశ్వరీ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.రాఘ వేంద్రరావు అన్నారు. నంద్యాల స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో గడివేములలోని శ్రీ రాజరాజే విద్యార్థి హాఫీజ్బ షాకు సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రిన్సిపల్ శ్వరీ పాఠశాలలో నిర్వహిస్తున్న తైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగియడంతో గురువారం సర్టిఫికెట్లు ప్రదానం చేసేందుకు ముఖ్య అతిధిగా ప్రిన్సిపల్ రాఘ వేంద్రరావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మండల చైర్ పర్సన్ వి. వి. కష్ణయ్య, తైక్వాండో కోచ్ జి. షబ్బీర్ హుస్సేన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో పాఠశాలలో 30 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం మంచి పరిణామమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. వి.వి. కష్ణయ్య మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యంను పెంపొందించుకోవడమే కాకుండా ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. ఆటలు ఆడటం వల్ల శారీరకంగా, చదువు పట్ల మంచి శ్రద్ధ గ్రహించగలరని అన్నారు. అనంతరం కోచింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే క్యాంపు నిర్వహించిన క్యాంపు ఇన్చార్జ్ షేక్ సాల్మన్బషాను అభినందించారు. విద్యార్థులకు ఉచితంగా క్యాంపు నిర్వహి ంచిన షేక్ సాల్మన్ బాషాను వి.వి. కష్ణయ్య అభినందించి ప్రోత్సహక బహుమతి అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు అందించేందుకు జగనన్న సురక్ష



- జూన్ 23 వ తేదీన ప్రారంభం
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జూన్ 17, మనం న్యూస్ : అర్హులందరికీ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 23 వ తేదీన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.సజన పేర్కొన్నారు. శనివారం విజయవాడ నుంచి జగనన్న సురక్ష కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శి భరత్ గుప్తాతో కలిసి ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ నియోజక వర్గ,మండల స్పెషల్ ఆఫీసర్ల తో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామాలు, మునిసిపాలిటీల్లో అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారికి, క్యాస్ట్ సర్టిఫికెట్, రెసిడెన్స్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, జనన మరణ ధ్రువీకరణ పత్రము, మ్యారేజ్ సర్టిఫికెట్ లాంటి అవసరమైన పత్రాలను తక్షణమే అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేయ డం జరుగుతోందన్నారు. పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించేలా షెడ్యూలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపిడిఓ, డిప్యూటీ తహసిల్దారు ఒక టీముగా, తహసిల్దారు, ఈఓఆర్డి రెండవ టీముగా ఏర్పడి గ్రామాలను సందర్శిం చాలన్నారు. జూలై 1వ తేదీ నుంచి నాలుగు వారాల్లో అన్ని సచివాలయ పరిధిల్లో ఉన్న ప్రతి కుటుంబాన్ని సందర్శించేలా చర్యలు తీసుకోవాల న్నారు. మండల పరిధిలో ఏర్పాటు చేసిన ప్రతి ఒక్క టీము సోమవారం, పబ్లిక్ హాలిడేస్ తప్ప మిగిలిన రోజుల్లో రోజు విడిచి రోజు, రోజుకు రెండు సచివాలయాలు, అర్బన్లో అయితే కనీసం 5 సచివాలయాల లోపుగా సందర్శించాలన్నారు. టీములు సందర్శనకు వెళ్లేందుకు వారం రోజుల ముందే వాలంటీర్లు ఏ రోజు అధికారులు వస్తారనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని, ముందే ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ లేదా సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరములు తెలుసుకొని యాప్ నందు రిజిస్టర్ చేయాలన్నారు. ప్రజలతో సానుకూలంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రజా సమస్యలను సంతప్తి స్థాయిలో పరిష్కరించేందుకు,హాఅర్హులెవరు మిగిలిపోకుండా పథకాలను అందరికి అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో నియోజకవర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ట్రై మోటార్ సైకిల్ పంపిణీ

మంత్రాలయం, జూన్ 17, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ట్రై మోటార్ సైకిల్ ను, మండంలో ఉన్న దివ్యాంగులకు మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి శనివారం రాంపురం గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. ఇంతకుముందు దివ్యాంగుల ఎమ్మెల్యే బాలనాగరెడ్డికి పూలమాలలో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీంరెడ్డి, పెద్దకడబూరు మండలం అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, పిఏ వెంకటరామిరెడ్డి, తదితరులు ఉన్నారు.



## ఉపాధి పనులు తనిఖీ



గడివేముల, జూన్ 17, (మనం న్యూస్) : మండలంలోని బూజునూరు గ్రామంలో గురువారం జరుగుతున్న ఉపాధి పనులను ఏపీడి బాలాజీ నాయక్ తనిఖీ చేశారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపీడి బాలాజీ నాయక్ మాట్లాడుతూ అన్ని గ్రామాలకు చెందిన రైతులకు పండ్ల తోటల పెంపకం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తదనంతరం గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైదానం ఎక్కువగా ఉండటంతో చెట్లను పెంచాలని ప్రధానోపాధ్యాయుడిని కోరాడు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకటరమణ, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక



ఎమ్మిగనూరు, జూన్ 17, మనం న్యూస్ : పట్టణంలోనిహాశ్రీ నీలకంఠశ్వర స్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జగనన్న విద్యా కానుక'' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థిని, విద్యార్థులకు అందజేసిన ఎమ్మెల్యే ''ఎర్రకోట చెన్నకేశవరెడ్డి'' గారు మాట్లాడుతూ జగనన్న నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడుల రూపు రేఖలు మార్చడమే కాకుండా పిల్లలు బాగా చదవాలంటే వారికి పౌష్టిక ఆహారం కూడా అవసరమని అందుకోసం బడులలో మధ్యాహ్నం భోజనం మెనూ కూడా మార్చడం జరిగింది. ప్రతి పేద విద్యార్థికి అండగా ఉంటూ ప్రతి విద్యార్థికి బూట్లు, పుస్తకాలు, బ్యాగులు ఉచితంగా ఇస్తున్నామని, పేదవారు ఎవరు చదువుకు దూరం కాకూడదు అనే ఉద్దేశ్యంతో అమ్మబడి ప్రవేశపెట్టి పేదల పిల్లల రూపురేఖలు మారుస్తున్నారు మన జగనన్న ప్రతి విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలి అని ఇంగ్లీష్ మీడియం కూడా ప్రవేశ పెట్టడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ స్టోర్ చైర్మన్, నాయకులు, ఎం.ఇ.ఓ, పాఠశాల ఉపాధ్యాయులు అధికారులుహాతదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలు



నందికొట్కూర్, జూన్ 17, (మనం న్యూస్) : నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని కార్యాలయంలో వైయస్సార్ సెంటినరీ హాలులో నిర్వహించిన ''జగనన్న ఆణిముత్యాలు'' కింద జిల్లా స్థాయి ప్రతిభా పురస్కార ప్రదానోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లాబికలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్. జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి . పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి , ఎమ్మెల్సీలు ఇషాక్ బాషా , రామ చంద్రారెడ్డి , మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి , నంద్యాల మునిసిపల్ చైర్పర్సన్ మాబున్నిసా , నందికొట్కూరు పట్టణ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి , డిఈఓ సుధాకర్ రెడ్డి , డిఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి వీరందరూ ఆణిముత్యాలు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన 41 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు జిల్లాస్థాయి ప్రతిభా, నగదు పురస్కారాలతో పాటు మెడల్, మెమెంటోలతో బహుకరించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, యంపీ, ఎమ్మెల్సీలు, నంద్యాల, నందికొట్కూరు మునిసిపల్ చైర్పర్సన్లు తదితరులు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించిన అతిథులు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డి



కోసిగి, జూన్ 17, (మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామాల అభివద్ధి కోసం పెద్ద పీట వేయడం జరిగిందని, అందులో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కోసిగి ప్రజల అభ్యర్థన మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి రిజిస్టర్ ఆఫీసు వరకు దాదాపు 7లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి కోసిగి మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్ యుగంధర్ రెడ్డి, యంపీపీ ఈరన్న, మహంతేష్ స్వామి, నాడిగేని నాగారాజు, మాణిక్యరాజు, మాజీ జెడ్పిటిసి దళవాయి మంగ మ్మ, ఉరుకుంద ఆలయ బోర్డ్ మెంబర్ బుళ్ళి నరసింహులు, జంపా పురం బసిరెడ్డి,ముకుంద కిష్టప్ప, వందగల్లు లక్ష్మయ్య, మల్లికార్జున గౌడ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాస్కర్, కాంట్రాక్ట్ నాగరాజు పాల్గొన్నారు.

## రేపు 'స్పందన' కార్యక్రమం

- జిల్లా కేంద్రంలోని సునయన ఆడిటోరియంలో, డివిజన్, మండల, మునిసిపల్ కార్యాలయాల్లో ప్రజల నుండి వినతుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జూన్ 17, మనం న్యూస్ : ఈ నెల 19 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో "స్పందన" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం, జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.సజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సీఈవో దిష్టిబొమ్మ దహనం



కర్నూలు స్పోర్ట్స్, జూన్ 17, మనం న్యూస్ : క్రీడా సంబరాలకు స్టేడియంలోకి అనుమతించని సీ.ఈ.వో. రమణ ఏకపక్ష నిర్ణయాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మను, క్రీడా సంఘ నాయకులు దగ్ధం చేశారు. స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియం ప్రాంగణంలో ప్రధాన రోడ్డుపై సీ.ఈ.వో. దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం మాట్లాడారు. శనివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ప్రాంగణం బయట రోడ్డుపై సీ.ఈ.ఓ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రామాంజనేయులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి క్రీడా సంబరాలను తమ ఆధ్వర్యంలో జరుగుతూ వచ్చాయని ఈ విషయం సీ.ఈ.వో. కు తెలుసని అయితే ఉద్దేశపూర్వకంగానే తమకు నిరాకరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిర్వహించేందుకు అవకాశం ఉన్నప్పటికీ దాన్ని కూడా నిరాకరించడం పట్ల సీ.ఈ.ఓ. కి క్రీడల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది అన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మార్గదర్శకాలను తుంగలో తొక్కి ఏకపక్ష నిర్ణయంపై తాము వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. సోంత అక్రమ ఆస్తులు, ప్రభుత్వ నిధుల పైన సి.బి. సి.ఐ.డి ఎంక్వయిరీ చేసి ఏకపక్ష నిర్ణయం ఎందుకు చేస్తున్నారో బట్టబయలు చేయాలని కోరారు. సీ.ఈ.ఓ. పట్ల నిరసన వ్యక్తం చేసే దిష్టిబొమ్మ చేసిన కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాలు క్రిడాకారులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

- కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్



కోడుమూరు, జూన్ 17, మనం న్యూస్ : జగనన్నతోనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్, అన్నారు శనివారం స్టాంటన్‌పురం ఎమ్మెల్యే ఆఫీస్ నందు కోడుమూరు నియోజకవర్గ ఉద్యోగ ఉపాధ్యాయుల ఫ్రెండ్లీ గవర్నమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్, అధ్యక్ష వహించి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నారు ఉద్యోగస్తులు వారి సమస్యలు చెబుతూ నాలుగేళ్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన గురించి వివరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగస్తుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మీ సమస్యలన్నీ కూడా రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు పాదయాత్రలో హామీ ఇచ్చిన ప్రకారంగా అమ్ములు చేస్తున్నారని కాంటాక్ట్ ఉద్యోగస్తులను రెగ్యులు చేసిన ఘనత మన వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు రాబోయే రోజుల్లో మీ అందరి సహకారం జగనన్న పైన ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతుకు ఆర్థిక సహాయం



మంత్రాలయం, జూన్ 17, మనం న్యూస్ : మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన సుంకేశ్వరి ముక్కరన్న కు సంబంధించిన గడ్డి వాము గత వారం రోజుల క్రితం ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగి పడి మంటలు చెలరేగి గడ్డి వాములు దగ్ధమైన విషయం అందరికీ తెలిసిందే. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ నేత వై.ప్రదీప్ రెడ్డి బాధిత రైతుకు రూ 20 వేల రూపాయల నగదును శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో గ్రామ నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా, నాయకులు రోగప్ప, రవి రెడ్డి, బొజ్జప్ప, నారయణ, డీలర్ బొజ్జప్ప, వీరన్న గౌడ్, నరసప్ప తదితరులు ఉన్నారు.

# సమాజంలో మార్పులు తీసుకొచ్చేందుకు విద్య ఒక్కటే ప్రధానం

- విద్యార్థులకు, తల్లిదండ్రులకు సత్కారం
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి, జూన్ 17, మనం న్యూస్ : పేదరికం నుండి బయట పడటానికి, సమాజంలో సమూల మార్పులు తీసుకురావడానికి విద్య ఒక్కటే ప్రామాణికమని, బడ ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించి చక్కటి విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను కోరారు. శనివారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జగనన్న ఆణిముత్యాలు కింద జిల్లా స్థాయి ప్రతిభా పురస్కార ప్రదానోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి, పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీలు ఇషాక్ బాషా, రామచంద్రారెడ్డి, మార్కెట్ఫడ్ ఛైర్మన్ పిపి నాగిరెడ్డి, నంద్యాల మునిసిపల్ ఛైర్పర్సన్ మాబున్నిసా, నందికొట్కూరు మునిసిపల్ ఛైర్పర్సన్ సుధాకర్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ పేదరికాన్ని పారద్రోలేందుకు, సమాజంలో మార్పులు తీసుకొచ్చేందుకు విద్య ఒక్కటే ప్రధాన వనరని గుర్తెరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. ఈ ఏడాది 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో జిల్లా నుండి మాస్ కాపీయింగ్ జరిగినట్లు ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని, నిజమైన ఫలితాలు వెల్లడయ్యాయన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, ఇతర అభివద్ధి సంక్షేమ కార్యాక్రమాలకు ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఇందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో నాడు నేడు క్రింద అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గోరు ముద్ద కార్యక్రమం క్రింద చిరుదాన్యాలను కూడా కలిపి మెనూ ప్రకారము విద్యార్థులకు ఆహార పదార్థాలు అందిస్తున్నామన్నారు. నాణ్యత కల జగనన్న విద్యా కిట్లు అందాయని విద్యార్థులందరికి కిట్లను పంపిణీ చేశామన్నారు.





విద్యార్థులు ఏ ఏ సబ్జక్టులలో వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆయా సబ్జక్టులలో భోధన అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. దీనితో పాటు జిల్లాలో ఎనిమిది నైపుణ్యం గల శిక్షణా సంస్థలు ఉన్నాయని అర్హులైన విదార్థులకు నాణ్యమైన శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాధించాలన్న తపన ఉంటె ఎంత కష్టమ్మైనప్పటికిని సాధించేందుకు ఉత్సాహంతో ముందు కెళితే భవిష్యత్తులో ఉజ్వల ఫలితాలు వస్తాయని విద్యార్థులకు కలెక్టర్ హితభోధ చేశారు.జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకొని 2022-23 పడవ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు క్రింద 41 విద్యార్థులను సత్కరిస్తున్నామన్నారు. పదో తరగతిలో జిల్లా టాపర్‌కు రూ.50 వేలు, రెండో బహుమతిగా రూ.30 వేలు, మూడో బహుమతిగా రూ.15 వేలు నగదు బహుమతి అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్‌లో టాపర్ గా నిలిచిన ఒక్కొక్కరికి రూ.50 వేలు నగదు బహుమతి ప్రధానం చేసినట్లు ఆమె తెలిపారు.యం.యల్.సి. ఇసాక్ భాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించడం ప్రశంశనీయమన్నారు. పండుగ వాతావరణంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి శుభాభినందనలు తెలిపారు.

టీచర్స్ యం.యల్.సి. రామచంద్రా రెడ్డి మాత్లాదుతూ విద్యా విధానంలో పెను మార్పులు తీసుకొచ్చేందుకు నాడు నేడు క్రింద వేల కోట్ల రుపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. కార్పో రేట్ స్కూళ్ళకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం 10వ తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణి ముత్యాలు జిల్లాస్థాయి ప్రతిభా, నగదు పురస్కారాలతో పాటు మెడల్, మెమెంటోలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, యంపీ, ఎమ్మెల్సీలు, మునిసిపల్ ఛైర్పర్సన్లు బహూకరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించారు. డిఈఓ సుధాకర్ రెడ్డి, డివిఈ ఓ సుజాత, డిఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు భూమి పూజ

నందికొట్కూరు, జూన్ 17, (మనం న్యూస్) : నందికొట్కూరు మండలంలోని శాతనకోట గ్రామంలో సిమెంట్ రోడ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మురళి కష్ణారెడ్డి, శనివారం నాడు శాతనకోట గ్రామంలో, గ్రామ సర్పంచ్ జనార్ధన గౌడ్, ఆధ్వర్యంలో, శాసనకోట. జంగం పాడు గ్రామాలకు 14 లక్షల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని మండల అధ్యక్షుడు మురళి కష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మురళి కష్ణారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. మన నందికొట్కూరు యువ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహాయ సహకారాలతో నందికొట్కూరు నియోజకవర్గం అభివద్ధి పథంలో ముందుకు సాగడం జరుగుతుందని. గత ఏ ప్రాంతంలో జరిగినటువంటి అభివద్ధి పనులు వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ కూడా, మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం, వాలంటరీ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఏ ఒక్క చిన్న రేకమేండేషన్ లేకుండా ప్రజలు వారి యొక్క పనులను సచివాలయం లోనే పూర్తి చేసుకునే విధంగా సచివాలయ వ్యవస్థ ముందుకు సాగుతుంది. ఈరోజు మన మందరము సంతోషించ దగ్గ విషయం ఒకటే మన పనులు మనము ఒకే రోజులో పూర్తి చేసుకోవడం జరుగుతుందని మండల అధ్యక్షులు మురళి కష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి



నందికొట్కూరు మండల అధ్యక్షులు మురళీకష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పబ్బతి జ్యోతి రవి. ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. సర్పంచ్ జనార్ధన్ గౌడ్, ఆధ్వర్యంలో శాతనకోట గ్రామం అభివద్ధి పథంలో దూసుకు పోతుంది. జగనన్న సంక్షేమపథకాలు గ్రామాల అభివద్ధి లక్ష్యంగా నిర్దేశించబడినాయి. ఈ కార్యక్రమంలో దామగట్ల ఉపసర్పంచ్ యేసురత్నం వైసిపి సీనియర్ నాయకులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంట్రాక్టర్ శివ నాగిరెడ్డి. వెంకటేష్ రవికుమార్, శాతన కోట వైసీపీ నాయకులు మాదన్న గౌడ్, జక్కుల పెద్దస్వాములు, జక్కుల సుధాకర్, జక్కుల మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా రైతులతో సమీక్ష సమావేశం



జూపాడుబంగ్లా, జూన్ 17, (మనం న్యూస్) : జూపాడు బంగ్లా మండలంలోని మండ్లేం సబ్ స్టేషన్ నందు రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ ఏడి శ్రీనివాసులను మండ్లెం తంగడంచ తర్తూర్ రైతులు కోరారు. శనివారం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొలాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించేందుకు కషి చేస్తామని ఏడి రైతులను కోరారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తమకు ఏమైనా సమస్యలు ఉంటే ఫోన్ చేస్తే వారికి స్పందించాలని రైతులు వారినీ కోరారు రైతులకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని ఏడి విద్యుత్ అధికారులకు సూచించారు ఈ సమావేశంలో ఏ ఈ రామా ఆచారి లైన్మెన్ భూషణం మిగతా గ్రామాల లైన్మెన్లు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# జూలై 15 నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి



- టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, జూన్ 17, మనం న్యూస్ : జూలై 15 నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని టెలి కాన్ఫరెన్స్లో మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్ లతో ఇళ్ళ నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పనుల అమలుపై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం నాడు స్టేజ్ కన్వర్షన్ పనులలో జీరో పురోగతి సాధించిన నందవరం, గూడూరు రూరల్, కొసిగి, కౌతాళం ఎంపిడిఓలతో మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యాలు తక్కువ ఉన్నప్పటికీ కూడా జీరో పురోగతి సాధించడం ఏంటని నందవరం, గూడూరు రూరల్ ఎంపీడీవోలను కలెక్టర్ ప్రశ్నించారు. సాధించాల్సిన లక్ష్యాలు ఎక్కువగా ఉన్న కొసిగి, కౌతాళం మండలాలు కూడా జీరో పురోగతి సాధించడం ఏంటని కొసిగి, కౌతాళం ఎంపిడిఓల మీద కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇచ్చిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంపిడిఓ లను కలెక్టర్ ఆదేశించారు. సాధిం చాల్సిన లక్ష్యాలు ఎక్కువగా ఉన్న కొసిగి, కౌతాళం, మంత్రాలయం, వెల్దుర్తి, కర్నూల్ అర్బన్ మండలాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి తీసుకొని వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జును దుని కలెక్టర్ ఆదేశించారు. కొసిగి, కౌతాళం, మంత్రాలయం మండలాలు సందర్శించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ నారాయణని ఆదేశించారు. గత నాలుగు రోజులలో 4 కూడా స్టేజ్ కన్వర్షన్ చేయని సి.బెలగల్, పెద్దకడుబూరు ఎంపిడిఓలతో అదే విధంగా బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లీటెడ్ స్థాయికి సంబంధించి పురోగతి సాధించని చిప్పగిరి,కోడుమూరు, ఆలూ రు అసిస్టెంట్ ఇంజనీర్స్ తో మాట్లాడుతూ ప్రతి రోజూ స్టేజ్ కన్వర్షన్ లో పురోగతి సాధించాలని, జూన్ 30 నాటికి బిబిఎల్ స్థాయిలో ఉన్న ఇళ్ళ నిర్మాణాలు బిఎల్ స్థాయికి తీసుకొని వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను, అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ మొబిలైజేషన్ లో తక్కువ శాతం నమోదు చేస్తున్నారని, అత్యంత తక్కువ శాతం నమోదు చేసిన దేవనకొండ, కష్ణగిరి, ఎమ్మిగనూరు మండలం ఎంపిడిఓలు 100 శాతం నమోదు చేయాలని 100 శాతం కంటే తక్కువ ఎప్పుడు కూడా నమోదు అవ్వకూడదని డ్వామా పిడి ని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించిన శాంక్షన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. టెలికాన్ఫరెన్స్లో హౌసింగ్ పిడి, డ్వామా పిడి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో శ్రీ అక్షోభ్యరామప్రియ తీర్థులు



మంత్రాలయం, జూన్ 17, (మనం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శనివారం శ్రీ అక్షోభ్య తీర్థులు, శ్రీ అక్షోభ్య తీర్థ సంస్థాన జూనియర్ పీఠాధిపతి శ్రీ బాల స్వామీజీ వచ్చారు. వారికి మఠం అధికారులు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. వారు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం ఊంజల మంటపంలో పండిత కేసరి రాజా యస్ గిరియాచార్యుల ఆధ్వర్యంలో వాఖ్యార్థ ఘోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ వెంకటేష్ జోషి, పిఆర్వో నెలి వ్యాసరాజ్ , బిందు మాధవ్ జయతీర్థ, మఠం అధికారులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఫలితం మీదే

డోన్, జూన్ 17, (మనం న్యూస్) : డోన్ పట్టణం, పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు, పద్మావతమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ప్రభాకర్, అతిథులుగా ప్రధానోపాధ్యాయులు సురేష్, రామ నర్సప్ప పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండి చక్కగా చదివి మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మండలస్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, మంచి మార్కులు సంపాదించి, ప్రతిభను కనపరచాలని కోరారు. ఈ సందర్భంగా డోన్ పాతపేట పాఠశాల యందు 2022-23 విద్యా సంవత్సరానికి ప్రతిభ కనబరిచిన సాయి కౌశిక్, దాదా సయ్యద్, జయ నరసింహలకు, వరుసగా.3000, 2000, 1000 లను ప్రభుత్వం ఇచ్చి గౌరవిస్తే, ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ, వరుసగా 1000,750 ,500 బహుమతి గా ఇవ్వడం జరిగిందని, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. అలాగే తల్లిదండ్రులను అభినందించి సన్మానం చేశారు. ఆ తర్వాత విద్యార్థులు మాట్లాడుతూ, మాకు చదువు చెప్పి మంచి మార్కులు రావడానికి కషి చేసిన మా ఉపాధ్యాయులకు మా వందనాలు అంటూ వాటిని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యా యులు వచ్చిన అతిథులకు శాలువ కప్పి, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటాన్ సంస్థ అధినేత సాయినాథ్ మాట్లాడుతూ నిరంతరం మా సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ గౌడ్, వెంకటరమణ, వెంకటలక్ష్మి, రాధ అల్లిపిర, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎన్ఎస్ బాబు, ప్రసాద్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భూకాంత రెడ్డి, మద్దిలేటి శివన్న, లీలావతమ్మ, దేవేంద్రప్ప ,భారతి ,సురేష్, విజయ్ కుమార్ శ్రీనివాసులు, రమేష్, ఎస్తేరమ్మ శ్రీనివాసులు, సంజీవరెడ్డి, ప్రసాద్ రావు, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, తదితరులు పాల్గొన్నారు.




## కానిస్టేబుల్ కుటుంబానికి తోటి బ్యాచ్ పోలీసుల చేయూత



కర్నూలు సిటీ, జూన్ 17, మనం న్యూస్ : జిల్లా పోలీసు శాఖ లో 2011 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ ఎస్. అన్సర్ భాషా కర్నూలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ లో ఉంటూ డిప్యూటేషన్ పై కర్నూలు జిల్లా పంచాలింగాల సెబ్ చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తూ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మతి చెందారు. ఈ సంధర్బంగా తమ తోటి కానిస్టేబుల్ కుటుం బానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచి ఆదుకు నేందుకు 2011 బ్యాచ్ పోలీసులు తమ వంతు సహాయంగా సేకరించిన మొత్తం రూ. 2 లక్షల 87 వేల నగదును శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కష్ణకాంత్, చేతుల మీదుగా షేక్ అన్సర్ భాషా భార్య షేక్ సన అఫ్రీన్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో 2011 బ్యాచ్ పోలీసులు, షేక్ అన్సర్ భాషా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మోదీ స్టేడియంలో ఆడటానికి ఎందుకంత భయం..

## • పీసీబీపై ఫైర్ అయిన షాహిద్ అఫ్రిది!

కరాచీ: భారత్ వేదికగా ఈ ఏడాది జరగనున్న వన్డే ప్రపంచకప్లో తమ మ్యాచ్లను అహ్మదాబాద్లో కాకుండా ఇతర వేదికల్లో పెట్టాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) కోరడాన్ని ఆ దేశ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది తప్పు బట్టాడు. అహ్మదాబాద్ వేదికగా ఆడేందుకు పాకిస్థాన్ జట్టుకు ఉన్న సమస్య ఏంటని ప్రశ్నించాడు. నరేంద్రమోదీ స్టేడియంలో ఆడేందుకు పాకిస్థాన్ జటుకు అంత భయం ఎందుకు? అని నిలదీసాడు. షెడ్యూల్ ప్రకారం ఆడి గెలిచి రావాలని సూచించాడు. ఓ పాక్ చానెల్తో మాట్లాడిన అఫ్రిది.. వేలాది భారతీయ అభిమానుల ముందు మ్యాచ్ గెలవడమే అసలమైన విజయమని చెప్పుకొచ్చాడు.'అహ్మదాబాద్లో ఆడేందుకు పాకిస్థాన్ జట్టు ఎందుకు నిరాకరిస్తుందో నాకు అర్థం కావడం లేదు. ఆ మైదానం ఏమైనా నిప్పులు కురిపించేదా..? లేక దయ్యాలు, భూతాలున్నాయా? ఒకవేళ ఇదే మీ సమస్య అయితే ఆ సవాళ్లను స్వీకరించండి. షెడ్యూల్ ప్రకారం అక్కడికే వెళ్లి.. వేలాది భారతీయ అభిమానుల ముందు మ్యాచ్ గెలిచి చూపించండి. అప్పుడే కదా అసలు మజా లభిస్తోంది. పాకిస్థాన్ గెలవడమే మనకు ముఖ్యం. భారత్కు అక్కడ మ్యాచ్లు నిర్వహించడం సౌకర్యవంతమైతే అక్కడే ఆడాలి. వాళ్లు కోరుకున్న పిచ్ పై ఆడి మ్యాచ్ గెలవాలి. అలా సాధించిన గెలుపే అసలైన విజయం'అని షాహిద్ అఫ్రిది చెప్పుకొచ్చాడు. అక్టోబర్లో జరిగే వన్డే ప్రపంచ కప్ సంబంధించిన షెడ్యూల్ను బీసీసీఐ ఇప్పటికే ఐసీసీకి పంపించింది. ఈ షెడ్యూల్పై పాకిస్థాన్ అభ్యంతరాలు తెలుపుతుండటంతో ఆలస్యమవుతోంది. పాకిస్థాన్ అభ్యంతరాలు తొలిగిపోతే షెడ్యూల్ అధికారికంగా విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే డ్రాఫ్ట్ షెడ్యూల్ బయటకు వచ్చింది. మరోవైపు పాకిస్థాన్ రావడానికి భారత జట్టుకు ఉన్న సమస్యే తమకు ఉందని పీసీబీ ఛీఫ్ నజమ్ సేథీ అన్నాడు. తమ ప్రభుత్వం అనుమతిస్తేనే ప్రపంచకప్ ఆడేందుకు భారత్ రాగలమని, ఇదే విషయాన్ని ఐసీసీకి తెలియజేశామన్నాడు. తాము ముందుగా కోరిన వేదికల్లో అహ్మదాబాద్ లేదని, కానీ భారత్ మాత్రం తమతో అక్కడే మ్యాచ్ నిర్వహించాలని చూస్తోందన్నాడు. పెద్ద మైదానం.. లక్ష సీటింగ్ కెపాసిటీ ఉండటంతోనే భారత్-పాక్ మ్యాచ్ను నరేంద్ర మోదీ స్డేడియం వేదికగా నిర్వహించేందుకు బీసీసీఐ మొగ్గు చూపుతోంది.



## నా కులపోడిని ఏమైనా సెలెక్ట్ చేశానా?: ఎమ్మెస్కే ప్రసాద్

హైదరాబాద్: వన్డే ప్రపంచకప్ -2019 జట్టులో తనను ఎంపిక చేయకపోవడం కొందరి పాత్ర ఉందని వెటరన్ క్రికెటర్ అంబటి రాయుడు చేసిన వ్యాఖ్యలపై అప్పటి చీఫ్ సెలెక్టర్, తెలుగు తేజం ఎమ్మెస్కే ప్రసాద్ స్పందించాడు. రాయుడిని తీసుకోవడం, తీసుకోకపోవడం వ్యక్తిగత నిర్ణయం కాదని, ఐదుగురితో కూడిన సెలెక్షన్ కమిటీ సమష్టిగా తీసుకున్న నిర్ణయమని స్పష్టం చేశాడు. ఇటీవలే క్రికెట్కు గుడ్బై చెప్పిన అంబటి రాయుడు రాజకీయాల్లోకి వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలో ఓ తెలుగు ఛానెల్కు ఇచ్చిన సుదీర్ఘ ఇంటర్వ్యూలో తన కెరీర్కు సంబంధించిన ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. కెరీర్ ప్రారంభంలో ఎమ్మెస్కే ప్రసాద్తో ఉన్న విభేదాలు 2019 వన్డే ప్రపంచకప్ జటులో చోటు దక్కకుండా చేశాయని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆటగాళ్లే తన కెరీర్కు అడుగడుగున అడ్డుపడ్డారని తెలిపాడు. ఈ ఆరోపణలపై ఎమ్మెస్కే ప్రసాద్ మరోసారి వివరణ ఇచ్చుకున్నాడు. 'సెలెక్షన్ కమిటీలో ఐదుగురు సభ్యులు ఉంటారు. జట్టు ఎంపిక సమయంలో కెప్టెన్ కూడా ఉంటాడు. ఎవరూ వ్యక్తిగత నిర్ణయం తీసుకోవడానికి ఆస్కారం ఉండదు.

## చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్..

### • 112 ఏళ్ల ఆసీస్ రికార్డు గల్లంతు!

మిర్పూర్: టెస్ట్ క్రికెట్లో పసికూన బంగ్లాదేశ్ చరిత్ర సృష్టించింది. అఫ్గానిస్థాన్తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్లో 546 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. దాంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యధిక పరుగుల భారీ తేడాతో గెలిచిన మూడో జట్టుగా.. 21 శతాబ్దంలో తొలి టీమ్గా చరిత్రకెక్కింది. అత్యధిక పరుగుల తేడాతో గెలుపొందిన జట్ల జాబితాలో ఇంగ్లండ్ టాప్లో ఉంది. 1928లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో ఇంగ్లండ్ 675 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆ తర్వాత 1934లో ఆస్ట్రేలియా 562 పరుగుల తేడాతో ఇంగ్లండ్ను ఓడించింది. ఈ రెండు భారీ విజయాల తర్వాత బంగ్లాదేశ్ తాజా విజయం ఈ జాబితాలోకి ఎక్కింది. ఈ క్రమంలో 1911లో ఆస్ట్రేలియా 530 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఓడించిన రికార్డును బంగ్లాదేశ్ అధిగమించింది. శనివారం ముగిసిన ఏకైక టెస్టో 662 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్గానిస్థాన్ 115 పరుగులకే కుప్పకూలింది. టస్కిన్ అహ్మద్(4/37), షోరిఫుల్ ఇస్లామ్(3/28) అఫ్గాన్ పతనాన్ని శాసించారు. మెహ్దీ హసన్ మీరాజ్, ఎబాడాట్ హోస్సేన్ తలో వికెట్ తీసారు. అఫ్గాన్ బ్యాటర్లలో రెహ్మత్ షా(30) టాప్ స్కోరర్గా నిలిచాడు.



ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్లో 382 పరుగులకు కుప్పకూలింది. నజ్ముల్ హోస్సేన్ షాంటో(175 బంతుల్లో 23 ఫోర్లు, 2 సిక్సలతో 146) సెంచరీతో రాణించాడు. అనంతరం బంగ్లాదేశ్ 146 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్లో 425/4 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. నజ్ముల్ హోస్సేన్ షాంటో(151 బంతుల్లో 15 ఫోర్లతో 124), మోమినుల్ హక్(145 బంతుల్లో 12 ఫోర్లు, సిక్సో 121 నాటౌట్) సెంచరీలతో చెలరేగారు. రెండు ఇన్నింగ్స్లో శతకాలు నమోదు చేసిన నజ్ముల్ హోస్సేన్ షాంటోకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.




## అప్పటి నుంచే మహేష్పై యాక్షన్ సీన్స్

సూపర్ స్టార్ మహేష్ బాబు తన తాజా చిత్రం 'గుంటూరు కారం' సినిమాని త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్నాడు. ఇప్పుడు ఈ సినిమాకి సంబంధించి ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమా తర్వాతి షెడ్యూల్ జులై మొదటి వారానికి వాయిదా పడ్డట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ లో మహేష్ పై కొన్ని యాక్షన్ సీన్స్ ను షూట్ చేస్తారని టాక్. ఈ యాక్షన్ సీక్వెన్స్ కోసం ఓ భారీ సెట్ ను వేశారట. ఇక మహేష్ - త్రివిక్రమ్ కలయికలో ఈ సినిమా వస్తుండే సరికి, ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాని నిర్మిస్తోంది. ఈ సినిమా మహేష్ కెరీర్లో 28వ సినిమాగా తెరకెక్కుతుంది. జనవరి 13, 2024న రిలీజ్ కానున్న ఈ సినిమాలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు.

## వార్-2లో కియారా

రెండు నెలల కిందట ప్రకటన వచ్చిన వార్-2 గురించి ఇంకా సోషల్ మీడియాలో ఏదో ఒక టాపిక్ నడుస్తూనే ఉంది. కలలో కూడా ఊహించని కాంబినేషన్ సెట్టయ్యే సరికి అటు బాలీవుడ్ ఇటు టాలీవుడ్ రెండు ఇండస్ట్రీలలో ఒక్క సారిగా ఇదే హాట్ టాపిక్ అయిపోయింది. ఎన్టీఆర్, హృతిక్ రోషన్లను ఒకేసారి స్రీన్పై చూడబోతున్నాం అనే ఫీలింగే ఒక హై ఇస్తుంది. అందులోనూ హీరోగా ఒకరు విలన్గా మరొకరు కనిపిస్తారనడం గూస్బంప్స్ తెప్పిస్తుంది. ప్రస్తుతం అయాన్ ముఖర్జీ స్క్రిప్ట్ను తుది దశకు మెరుగులు దిద్దుతున్నాడట. రేపో మాపో స్క్రిప్ట్ను ఫైనల్ చేసి మరోసారి ఆ ఇద్దరు హీరోలను కలవబోతున్నాడట.ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ అప్డేట్ నెట్టింట నిన్నటి నుంచి తెగ హల్ చల్ చేస్తుంది. ఈ సినిమాలో బాలీవుడ్ భామ కియరా అద్వాని ఫిక్స్ అయిందని సమాచారం. అయితే ఎవరికి జోడీగా కియారా నటిస్తుందనదే క్లారిటీ రావాల్సి ఉంది. ఒకే మిషన్ మీద వ్యతిరేక దిశలో పనిచేస్తున్న ఈ ఇద్దరు హీరోలు ఆఖరికి దేశం కోసం ఒక్కటై చేతులు కలిపి దేశ ద్రోహుల అంతు చూడటమనే మేయిన్ పాయింట్తో ఈసినిమా తెరకెక్కనుందట. యష్ రాజ్ ఫిలింస్ అత్యంత భారీ బడ్జెట్తో ఈ సినిమాను నిర్మిస్తుంది.



## వైరల్ అవుతున్న సితార డ్యాన్స్ వీడియో

సూపర్ స్టార్ మహేష్ బాబు కుమార్తె సితార చాలా ఎనర్జిటిక్గా సరదాగా ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. సితార సోషల్ మీడియాలో కూడా బాగా యాక్టివ్గా ఉంటుంది. తన తండ్రి అభిమానుల కోసం సితార అప్పుడప్పుడు తనకు సంబంధించిన వీడియోలు ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ అభిమానుల్ని అలరిస్తుంటుంది.కాగా తాజాగా సితార ఇటీవల లవ్ స్టోరీ సినిమాలోని 'సారంగదరియా' పాటకు చక్కని అభినయంతో, క్యూట్ స్టెప్పులతో అలరించింది.



మనం సినిమా
manamcinema



## హెబ్బా పటేల్ 'సందేహం' ఫస్ట్ లుక్ రిలీజ్

యువ నటి హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా సినిమా సందేహం. విష్ణు వర్షిణి క్రియేషన్స్ బ్యానర్పై సత్యనారాయణ పర్చా నిర్మాతగా లవ్ కం యాక్షన్ థ్రిల్లర్గా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఊరికి ఉత్తరాన సినిమా ఫేమ్ సతీష్ పరమవేద దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమలో సుమన్ వూటుకూరు హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ పనులు కంప్లీట్ చేసుకొని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్ వేగవంతం చేసిన మేకర్స్ తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్లో హెబ్బా పటేల్ సీరియస్ లుక్ లో కనిపిస్తుండగా బ్యాక్గ్రౌండ్లో నాచురల్ లొకేషన్స్, ఇతర ముఖ్య లీడ్ రోల్స్ని చూపిస్తూ సినిమాపై ఆసక్తి పెంచేశారు. సందేహం అనే టైటిల్ చాలా డిఫరెంట్ గా డిజైన్ చేసి షి బిలీవ్డ్ అనే ట్యాగ్ లైన్ జోడించారు. మొత్తానికి ఫస్ట్ లుక్ తోనే ఈ మూవీ అందరిలో మంచి అంచనాలు అయితే క్రియేట్ చేసింది. సుభాష్ ఆనంద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో ఒక డిఫరెంట్ పాత్ర పోషిస్తోంది హెబ్బా పటేల్.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.